సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 4 ఏప్రిల్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 163

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ సప్తమి రా.1.49, మృగశిర ఉ.11.17 వర్జ్యం రా.7.24 నుంచి 8.57 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.23 నుంచి 9.12 వరకు తిరిగి మ.12.27 నుంచి 1.16 వరకు



6లో

## థాయ్‌లాండ్‌లో మోడీకి
# ఘన స్వాగతం

## 'వందేమాతరం' మరియు 'జై హింద్' అని నినాదాలు

● ముయాంగ్ ఎయిర్ పోర్టులో సిక్కు సంఘం సభ్యుల భాంగ్రా ప్రదర్శనలు ● దేశ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రతో భేటీ - పలు అంశాలపై కీలక చర్చ ● థాయ్ రామాయణం, రామకియన్ ప్రదర్శన లు తిలకించిన ప్రధాని మోడీ ● రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమవటం పట్ల హర్షం ● ప్రధానికి గీతను బహుమతిగా అందించిన థాయ్ ఇస్కాన్ సంఘం

ఆరో బిమ్స్టెక్ సదస్సులో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం థాయ్లాండ్ చేరుకున్నారు. ఆయన రాగానే, ప్రధాని మోదీకి ఉప ప్రధాని రవాణా శాఖ మంత్రి సూర్య జుంగ్రుంగ్రాంగ్కిట్ స్వాగతం పలికారు. థాయ్లాండ్ రాజధానిలోని డాన్ ముయాంగ్ విమానాశ్రయంలో సిక్కు సంఘం సభ్యులు భాంగ్రా ప్రదర్శించారు. భారతదేశం మరియు థాయ్లాండ్ మధ్య భాగస్వామ్య సాంస్కృతిక మరియు నాగరికత సంబంధాలను అందంగా ప్రదర్శించే థాయ్ రామాయణం, రామకియన్ యొక్క ఆకర్షణీయమైన ప్రదర్శనను ప్రధాని మోదీ చూశారు. బ్యాంకాక్లోని ఒక హోటల్లో ప్రధాని మోదీ రాక కోసం ఎదురుచూస్తున్న థాయ్లాండ్లోని భారతీయ ప్రవాస భారతీయులు 'వందేమాతరం' మరియు 'జై హింద్' అని నినాదాలు చేశారు.

## పారిశ్రామికాభివృద్దే
# ప్రధాన ధ్యేయం


● రూ.35 వేల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల స్టీలు ఉత్పత్తి ● హడ్కో నుండి ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.710 కోట్ల మేర ఋణం ● టెంపుల్ టూరిజంకు ప్రాధాన్యత ● గ్రామాల్లో మూడు రోజులు ఐఏఎస్ అధికారులు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబం, దాలు, గృాఎహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థ సారధి. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృాఎద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అకాశాలు కల్పన కోసం నేటి మంత్రి మండలి సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.



2లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



● 322 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 82 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 3.98 శాతం వరకు పతనమైన టీసీఎస్ షేర్లు

వివరాలు-5లో

## వక్ఫ్ సవరణ బిల్లు
# రాజ్యాంగంపై దాడి


### సోనియాగాంధీ

బిల్లు- 2025పై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో సమాజంలో శాశ్వత విభజనను తీసుకురావడానికి భాజపా ప్రయత్నిస్తుందని విమర్శించారు.



6లో

## రాజ్యసభ ముందుకు
# వక్ఫ్ బిల్లు




6లో

● వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై కేంద్ర మంత్రి రిజిజు స్పష్టీకరణ ● వక్ఫ్ బోర్డుల్లో మహిళలకు ప్రాధాన్యం ● గిరిజన ఆస్తులకు రక్షణ కల్పిస్తూ వక్ఫ్ బిల్లు సవరణ ● ఇప్పటికే లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం

## ఇచ్చిన మాట
# నిలబెట్టుకున్నా

● దశాబ్దాల సమస్యను 10 నెలల్లో పరిష్కరించా ● అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసుగెలిచా ● నా మెజారిటీ కంటే వారి ఓట్లు తక్కువ, వారి మాటలను పట్టించుకోను ● ఉండవల్లి విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్

గతంలో మంగళగిరిలో జెసిబి పాలన చూశాం, ఎన్ డిఎ అధికారంలోకి వచ్చాక దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి ఉచితంగా శాశ్వత పట్టాలు అందించాలని నిర్ణయించాం.



## తిరుపతి - పళని మధ్య
# ఆర్టీసీ సర్వీసు ప్రారంభం



3లో

● బస్సు సర్వీసు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ● షష్ఠ షణ్ముఖ యాత్ర సందర్భంగా పళనిలో భక్తులకు ఇచ్చిన హామీని నెరవేర్చిన డిప్యూటీ సీఎం

## ట్రంప్ సుంకాలు...ఏం చేయనున్నారు?

● అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్న రాహుల్ గాంధీ ● రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన అనురాగ్ ఠాకూర్



6లో

## ట్రంప్ సుంకాలపై పీఎంవో
# సమావేశం



6లో

● సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ● కొత్త సుంకాలు భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై గణనీయ ప్రభావం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సునీతను ఏమైనా చేస్తారనే
# భయం నాలో ఉంది

● వివేకా హత్య కేసులోని నిందితులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారన్న షర్మిల ● అవినాశ్ బెయిల్‌పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని వ్యాఖ్య ● హత్య జరిగినప్పుడు అక్కడ అవినాశ్ రెడ్డి ఉన్నారన్న షర్మిల

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ పై బయట ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా కూతురు సునీత ప్రాణాలకు కూడా రక్షణ లేదని షర్మిల అన్నారు.



2లో

## కిలారు అరుణ కుమారికి
# ప్రముఖుల నివాళి

కిలారు కుటుంబాన్ని ఓదార్చిన సూర్య అధినేత నూకారపు సూర్యప్రకాశ రావు

భారతీయ జనతా పార్టీ నాయకులు కిలారు దిలీప్ మాతృమూర్తి కిలారు అరుణ కుమారికి ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నుకారపు సూర్యప్రకాశ రావు కిలారు అరుణకుమారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



3లో

## అమరావతి నిర్మాణంలో
# సింగపూర్ భాగస్వామ్యం?

● అమరావతి మాస్టర్ ప్లాన్ ఉచితంగా ఇచ్చారు ● ఇప్పటికే పలుమార్లు సింగపూర్ బృందం అమరావతిలో పర్యటన ● సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణలతో చర్చలు ● అమరావతిలోని పరిస్థితులను అధ్యయనం చేస్తున్న బృందం ● సానుకూలంగా అభిప్రాయాలు వ్యక్తం అయితే సింగపూర్ అంగీకరించే అవకాశాలు



2లో



● సీసీ కెమెరాలను పూర్తిగా పరిశీలన చేయాలి ● సమాచారాన్ని ఎప్పటికప్పుడు వివరించాలి

# పాస్టర్ ప్రవీణ్ కేసు విచారణపై సీఎం సూచనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు.

# పారిశ్రామికాభివృద్ధే ప్రధాన ధ్యేయం



● రూ.35 వేల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల స్టీలు ఉత్పత్తి ● హడ్కో నుండి ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.710 కోట్ల మేర ఋణం ● టెంపుల్ టూరిజంకు ప్రాధాన్యత ● గ్రామాల్లో మూడు రోజులు ఐఏఎస్ అధికారులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థ సారథి. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అకాశాలు కల్పన కోసం నేటి మంత్రి మండలి సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

**1.మౌలికవసతులు పెట్టుబడుల శాఖ.**

-మెస్సర్స్ ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ (/) దాదాపు ఒక లక్షా 35 వేల కోట్ల పెట్టు బడితో రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఇందుకై వారు కోరిన విధంగా అనకాపల్లి జిల్లాలోని డివిఎల్ పురం వద్ద 2.9 కి.మీ.ల వాటర్ ఫ్రంట్ తో ఒక క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకై ఆమోదం తెల్పడం జరిగింది.

-అయితే ఈ క్యాప్టివ్ పోర్టు అనుమతికై కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ (కెజిపిఎల్) కు సంబందించిన పోర్టు రాయితీ ఒప్పందంలోని క్లాజు నెం.30.1.1 (ఇండియన్ పోర్టు యాక్టు-1908) ను సవరించడం జరిగింది.

-ఈ నిర్ణయం ద్వారా మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల స్టీల్ ప్లాంట్ ను రూ.55,964 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబడుతుంది. జనవరి 2029 నాటికి తొలి దశ ఉత్పత్తి ప్రారంభించాలనే లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. మొదటి దశలో దాదావు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.

-అదే విధంగా ఏడాదికి 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల రెండో దశ స్టీల్ ప్లాంట్ ను రూ.80 వేల కోట్ల పెట్టుబడితో 2033 కి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. రెండో దశలో దాదావు 35 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.

-అదే విధంగా మొదటి దశలో ఏర్పాటయ్యే ఈ ఉక్కు పరిశ్రమకు అనుసంధానంగా 20.5 మిలియన్ మెట్రిక్ టన్స్ పెర్ యానమ్ సామర్థ్యం గల క్యాప్టివ్ పోర్టు ను రూ.5,816 కోట్లు వ్యయంతో జనవరి 2029 కల్లా ఏర్పాటు చేయబడుతుంది. దీని ద్వారా 1,000 మందికి ఉద్యోగాలు కల్పించబడతాయి.

-అదే విధంగా ఏడాదికి 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల రెండో దశ స్టీల్ ప్లాంట్ అనుసంధానంగా రెండో దశ క్యాప్టివ్ పోర్టు ను రూ.5,380 కోట్లు వ్యయంతో జనవరి 2029 కల్లా ఏర్పాటు చేయబడుతుంది. దీని ద్వారా 5,000 మందికి ఉద్యోగాలు కల్పించబడతాయి.

-ఈ ప్రాజక్టు నిర్మాణంలో ఎటు వంటి అడ్డంకులు లేకుండా నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు

-కూటమి ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటు పరంకాకుండా చూడటమే కాకుండా, కరెంటు బిల్లు రూ.2,400 కోట్లను ఈక్విటీగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది. ఫలితంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ మార్చి మాసంలో లాభాలను ఆర్జించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పోలిసింగ్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ పోలీసులను అక్కడ సెక్యురిటీగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో తీరప్రాంతం అభివృద్ధిపై కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది, అవకాశం ఉన్న చోట పోర్టులు, ఫిషింగ్ హర్బర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగింది.

**2.యువజన సర్వీసులు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ**

-రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయి, ఈ రంగాన్ని అభివృద్ధి పర్చడం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని వృద్ధి చేయడమే కాకుండా ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రంగం అభివృద్ధిపై దృష్టి సారించారు. టెంపుల్ టూరిజంకు కూడా పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. పర్యాటకులకు సరిపడా రూములు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ ఐదేళ్లలో దాదావు 50,000 రూములను నిర్మించాలని లక్ష్యంతో పర్యాటక శాఖ ఉంది.

-ఫలితంగా రాష్ట్రంలోని 3 స్టార్ అంతకంటే ఎక్కువ కేటగిరీ హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజును రూ.66 లక్షల నుండి రూ.25 లక్షలకు తగ్గించడానికి ఆమోదం కోసం యువజన సర్వీసులు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని ఆతిథ్య రంగాభివృద్ధికి తగిన అనుకూల వాతావరణాన్ని కల్పించడమవుతుంది.

-ఆతిథ్య మరియు పర్యాటక రంగం ఇతర రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధి చెందడానికి ఊతం ఇస్తూ తద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడంతో పాటు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.

**3.యువజన సర్వీసులు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ**

-చాలా సంవత్సరాల తదుపరి ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని రకాల కళలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కూడా ప్రభుత్వం ఉంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉగాది పురస్కారాలకు సంబంధించి జారీ చేయబడి అమలు చేయబడిన .. .56, డిపార్టుమెంట్.,:18.03.2025, ....65, డిపార్టుమెంట్., :26.03.2025 మరియు ....68, డిపార్టుమెంట్., :29.03.2025 ఉత్తర్వుల (ర్యాటిఫికేషన్) ఆమోదం కోసం యువజన సర్వీసులు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

**4.ఇంధన శాఖ**

-హడ్కో నుండి ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.710 కోట్ల మేర ఋణాన్ని తీసుకునేందుకు ప్రభుత్వ హామీ అందించడానికి గత మార్చి మాసంలో జారీ చేయబడిన .. . .35, :28.03.2025 ఉత్తర్వులను (ర్యాటిఫికేషన్) ఆమోదించేందుకు ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

**5.ఇంధన శాఖ**

-పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ కాంట్రాక్టు విషయంలో గత ప్రభుత్వ అనుసరించిన విధానం వల్ల / మరియు కు వాటిల్లిన దాదావు రూ.1735.35 కోట్ల నష్టాన్ని భర్తీ చేసేందుకు తేదీ:08.12.2024 న జారీ చేసిన ఆర్బిట్రేషన్ అవార్డు అమలుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. / రూ.742 కోట్లు మరియు రూ.986.17 కోట్ల మేర నష్టాన్ని భర్తీ చేయడం జరుగుతుంది.

**6.జనలవనరుల శాఖ.**

-చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్యాకేజీ ద్వారా నాగార్జున సాగర్ ఎడమ బ్రాంచ్ కెనాల్ వేంపాడు మేజర్‌లో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ:44,60,15,795/- ల అదనపు ఆర్థిక సాయం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు.

**7.జనలవనరుల శాఖ.**

-గోదావరి నది వరద జలాలను, ఇతర ప్రాజెక్టులను ఉపయోగించుకునేందుకు నిర్దేశించబడిన పోలవరం - బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ పనులను అమలు చేయడానికి మరియు పూర్తి చేయడానికి, కంపెనీల చట్టం, 2013 ప్రకారం 100% ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీగా జల వనరుల శాఖ జల హారతి కార్పొరేషన్ పేరుతో స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు చేసేందుకు మరియు దానికి అవసరమైన డైరెక్టర్లు, ఇతర సిబ్బందిని సమకూర్చుకునేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

-రాష్ట్రంలోని జలవనరులను అన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ అన్ని ప్రాంతాలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో మరీ ప్రత్యేకించి రాయలసీమను రతనాల సీమగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించడం జరిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదావు రూ.80 వేల కోట్లు ఖర్చుఅవుతాయనే అంచనా వేయడం జరిగింది.



విజయవాడలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారితో భేటీ అయిన ఎమ్మెల్సీ, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు.ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబుకి శుభాకాంక్షలు తెలియజేసినపవన్ కళ్యాణ్

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా

● దశాబ్ధాల సమస్యను 10నెలల్లో పరిష్కరించా ● అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసుగెలిచా ● నా మెజారిటీ కంటే వారి ఓట్లు తక్కువ... వారి మాటలను పట్టించుకోను ● కామన్ ఫెసిలిటీ సెంటర్, జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు ● త్వరలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన ● ఉండవల్లి విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



మంగళగిరి: గతంలో మంగళగిరిలో జెసిబి పాలన చూశాం, ఎన్ డిఎ అధికారంలోకి వచ్చాక దశాబ్ధాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి ఉచితంగా శాశ్వత పట్టాలు అందించాలని నిర్ణయించాం, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని ఈరోజు ఉండవల్లిలో తొలిపట్టాను అందజేశానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో గత పదిహేనేళ్లుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్ర గోవిందు కుటుంబానికి మంత్రి లోకేష్ ఇంటికెళ్లి బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...మంగళగిరిలో పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కీలకమైన హామీ నెరవేర్చా. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో స్థానిక ప్రజలు దశాబ్ధాలుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. వీరిని వేరే ప్రాంతాలకు పంపితే అక్కడకు వెళ్లి ఇల్లు నిర్మించుకోవడం ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని. వారి కష్టాలు చూశాకే అధికారంలోకి వచ్చాక బట్టలు పెట్టి మరీ శాశ్వత పట్టాలు ఇస్తానని చెప్పాను, ఆ హామీని ఈరోజు నెరవేర్చుతున్నందుకు ఆనందంగా ఉంది. తొలివిడతగా 3వేలమంది శాశ్వత పట్టాలు అందజేస్తున్నాం.

**ఘనవిజయంతో నా బాధ్యత పెరిగింది!**

2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి తొలిసారి పోటీచేసి 5,300 ఓట్లతేడాతో ఓడిపోయాను. మొదటి రోజు బాధపడ్డా, రెండో రోజునుంచి మంగళగిరి ప్రజల మనసు గెలిచేందుకు ప్రయత్నించా. గత అయిదేళ్లుగా సొంత నిధులతో నియోజకవర్గంలో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశా. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత తాగునీటి ట్యాంకర్లు, సొంత డబ్బుతో ఉచితంగా గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, వైద్యసేవల కోసం ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం మంగళగిరి ప్రీమియర్ లీగ్, ప్రతి గ్రామానికి స్పోర్ట్స్ కిట్స్ ఇచ్చాం. మంగళగిరి ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం. ఎన్నికల ప్రచారంలో 50వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరా. నన్ను గెలిపిస్తే చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని చెప్పా. మంగళగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 3వ అతి పెద్ద మెజారిటీ 91వేలతో నన్ను గెలిపించారు. ఈ ఘనవిజయంతో నాలో కసి, బాధ్యత పెరిగింది.

**మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పార్కులు, ప్లేగ్రౌండ్లు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నాం. మంగళగిరిలో మోడరన్ రైతుబజార్ నిర్మాణం, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధునీకరణ, మంగళగిరి ప్రజల కల అయిన వంద పడకల హాస్పటల్ ను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. స్థానిక సంస్థల నిధులు, సిఎస్ ఆర్ ఫండ్స్ తో గత పదినెలల్లో మంగళగిరి నియోజకవర్గంలో 50 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.

**మంగళగిరిని టిడిపి కంచుకోటగా మారుస్తా**


చేనేతలకు అధునాతన సాంకేతికతపై శిక్షణ, డిజైనింగ్ కోసం కేంద్రప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ ను ఏర్పాటుచేయబోతున్నాం. స్వర్ణకారుల కోసం 75ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. దీనివల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకోసం చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేస్తున్నాం. ఎపిలోనే మంగళగిరిని నెం.1గా నిలపాలన్నది మా లక్ష్యం. కుప్పం, హిందూపురం మాదిరి మంగళగిరిని తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మారుస్తా. ఇందుకోసం గత పదినెలలుగా అహర్నిశలు కష్టపడుతున్నా. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేద ప్రజల రెండున్నర దశాబ్దాల కోరికను ఈరోజు నెరవేర్చా. మంగళగిరిని చూశాక రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై వత్తిడి పెరుగుతుంది.

**3 విడతల్లో అందరికీ శాశ్వత పట్టాలు**

ఈరోజు ఉండవల్లిలో రాజమండ్ర గోవిందు కుటుంబానికి ఇచ్చిన పట్టా రిజిస్ట్రేషన్ విలువ రూ.9లక్షలు. మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. గతంలో మాదిరి బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడం లేదు. పేదల దశాబ్ధాల కల నెరవేరుస్తున్నాం. అటవీ భూముల్లో నివసించే వారికి ఆయాశాఖలతో మాట్లాడి జాగ్రత్తగా సమస్య పరిష్కరించాల్సి ఉంది.

ఇందుకు కొంత సమయం పడుతుంది. మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో నివసించే ప్రజలకు మూడువిడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రస్తుతం 150 గజాల్లోపు ఉంటున్న 3వేలమందికి పట్టాలు ఇస్తున్నాం. 2వవిడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి ఇస్తాం, 3వవిడత మిగిలిన వారందరికీ పట్టాల అందజేతకు చర్యలు తీసుకుంటాం. కాల్వగట్లపై నివసించే వారికి ప్రత్యామ్నాయం కోసం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని అన్వేషిస్తున్నాం. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, సిఆర్ డిఎ పరిధిల్లో ఉన్న గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వేర్వేరు మోడల్స్ సిద్ధం చేస్తున్నాం. మంగళగిరిలో నాపై ప్రత్యర్థుల విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదు. 2024 ఎన్నికల్లో నాకు వచ్చిన మెజారిటీ కంటే వారికి వచ్చిన ఓట్లు తక్కువ. కష్టపడి పనిచేసి మంగళగిరి ప్రజల మనసు గెలిచానని మంత్రి లోకేష్ చెప్పారు.

# అమరావతి నిర్మాణంలో సింగపూర్ భాగస్వామ్యం?



● అమరావతి మాస్టర్ ప్లాన్ ఉచితంగా ఇచ్చారు ● ఇప్పటికే పలుమార్లు సింగపూర్ బృందం అమరావతిలో పర్యటన ● సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణలతో చర్చలు ● అమరావతిలోని పరిస్థితులను అధ్యయనం చేస్తున్న బృందం ● సానుకూలంగా అభిప్రాయాలు వ్యక్తం అయితే సింగపూర్ అంగీకరించే అవకాశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి నిర్మాణంలో మళ్లీ సింగపూర్ భాగస్వామి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చీఫ్ సెక్రటరీ విజయానంద్ తో సింగపూర్ బృందం ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈ సందర్భంగా వారు అమరావతి నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణ పనులు జరుగుతున్న వైనంతో పాటు సింగపూర్ ప్రభుత్వం ఇచ్చిన మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధిని పట్టాలెక్కించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. సింగపూర్ ప్రతినిధి బృందం పర్యటనతో మరోసారి అమరావతి నిర్మాణంలో వారు భాగస్వామ్యమయ్యే అవకాశాలపై చర్చ ప్రారంభమయింది. ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘ, సుస్థిర ప్రభుత్వం ఖాయమన్న భావన ఏర్పడటంతో గతంలో అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన వారంతా మళ్లీ ముందుకు వస్తున్నారు. అమరావతి నిర్మాణంలో మొదట్లో సింగపూర్ కీలక పాత్ర. వహించారు. ఒప్పందాలు కూడా పూర్తయిన దశలో జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని రద్దు చేశారు. సింగపూర్ ప్రభుత్వం సీరియస్ గా ఒప్పందాలు చేసుకున్న తర్వాత కారణాలు లేకుండా రద్దు చేసుకుంటే అలాంటి వ్యవస్థలతోమళ్లీ పని చేయడానికి అసలు సిద్ధపడదు.అయితే అమరావతికి ఉచితంగా సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఇచ్చింది.దీనికి అనుగుణంగా అప్పటి మాస్టర్ ప్లాన్ లోని ఎక్కువ అంశాలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనితో అమరావతి నిర్మాణంలో మరోసారి భాగస్వామ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని అటు వ్యాపర వర్గాల్లోనూ, ఇటు అధికార వర్గాల్లోనూ వినపడుతుంది. అమరావతి నిర్మాణంలో సింగపూర్ భాగస్వామిగా ఉంటే, ఆ దేశంలోని మరి కొన్ని ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. దీనితో అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణ పనులు చేయవచ్చు. అంతర్జాతీయ కంపెనీలు కూడా సింగపూర్ బ్రాండ్ చూసి అమరావతికి వచ్చే అవకాశం ఉంది. సింగపూర్ ప్రతినిధి బృందం పర్యటించి పలు అంశాలను పరిశీలించింది. నిర్మాణ రంగానికి ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయా; ప్రస్తుతమున్న ఇతర రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత, ఆందోళనలు జరిగే అవకాశాలు ఉన్నాయా అని పరిశీలన చేస్తుంది. కొన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను కూడా సేకరిస్తుంది.ఈ సేకరణలో వారికి సానుకూల పరిస్థితులు కనపడితే సింగపూర్ అమరావతి నిర్మాణంలో చేయి కలిపే అవకాశాలు ఉంటాయి. అదే జరిగితే అమరావతి నిర్మాణం వేగంగా జరిగే అవకాశాలే అధికంగా ఉంటాయి. ఈ బృందం పర్యటనపై ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీకి ప్రత్యేక కార్యక్రమం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీకి మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నది. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేయాలని భావిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను జారీచేయలేదు. దీనికి తోడు స్థలాలు కొల్పోయిన వారి వివరాలు కూడా పూర్తిగా సేకరించలేదు. దీనితో స్థలాలు కోల్పోయిన వారి నుంచి ప్రభుత్వంపై వత్తిడి అధికంగా వచ్చింది. స్థానిక టీడీపీ శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు అక్కడి స్థలాలు కోల్పోయిన వారి బాధలను సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనితో వారి వివరాలను పూర్తిగా సేకరించేందుకు, టీడీఆర్ బాండ్లను ఇచ్చేందుకు అనువుగా శుక్రవారం నుంచి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత కూడా పాల్గొననున్నారు. టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం, ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం స్వయంగా డ్రైవ్ లో పాల్గొంటున్నట్లు ఆమె చెప్పారు. టీడీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని సూచించారు.

# మళ్ళీ కాకాణి గైర్హాజరు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హైడ్రామా కొనసాగుతోంది. పోలీసులకు సహకరిస్తానని.. విచారణకు వస్తానని చెబుతూనే తప్పించుకుని తిరుగుతున్నారు మాజీ మంత్రి. మూడవ సారి కూడా పోలీసుల విచారణకు కాకాణి గైర్హాజరయ్యారు. అక్రమ మైనింగ్ కేసులో ఇప్పటి వరకు మూడు సార్లు కాకాణికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆయనను కలిసి నోటీసులు ఇవ్వాలని పోలీసులు ప్రయత్నించిన ప్రతీసారి కాకాణి మాత్రం తప్పించుకుని తిరుగుతూనే ఉన్నారు. దీంతో ఆయన బంధువులకు నోటీసులు ఇస్తున్నారు పోలీసులు. నిన్న(బుధవారం) కూడా కాకాణి హైదరాబాద్‌లో ఉన్నారని పక్కా సమాచారంతో ఏపీ పోలీసులు ఎస్ఆర్‌నగర్‌లోని నివాసానికి వెళ్లారు. కాకాణి నివాసంలో ఓ ఫంక్షన్ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉదయం నుంచి ఇంట్లోనే ఉన్న ఆయన.. పోలీసులు వస్తున్నారని తెలుసుకుని అక్కడి నుంచి జంప్ అయ్యారు. తీరా అక్కడకు వెళ్లిన పోలీసులు నిరాశే ఎదురైంది. కాకాణి లేడని తెలుసుకున్న పోలీసులు అక్కడ ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చి వెళ్లారు. అక్రమ మైనింగ్ కేసులో ఏప్రిల్ 3న (గురువారం) నెల్లూరు రూరల్ డీఎస్పీ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈసారి కచ్చితంగా విచారణ రావాలని పోలీసులు స్పష్టం చేశారు. అయితే మూడో సారి కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. మూడవ సారి కూడా పోలీసుల విచారణకు డుమ్మా కొట్టారు మాజీ మంత్రి. పోలీసుల విచారణకు అస్సలు సహకరించకుండా కాకాణి హైడ్రామా ఆడుతున్న పరిస్థితి. ఇటీవల పోలీసు అధికారులను తీవ్రస్థాయిలో బెదిరించి, దూషించారు కాకాణి. గతంలోనూ ఓ కేసులో ఇదే తరాహాలో కాకాణి హైడ్రామా చేసిన విషయం తెలిసిందే. చివరకు సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు.

# 16వ ఆర్థిక సంఘం పర్యటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాలుగు రోజుల పర్యటన నిమిత్తం 16వ ఆర్థిక సంఘం ఈనెల 14న రాష్ట్రానికి రానుంది. ఆర్థిక సంఘంతో ఈనెల 16న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సమావేశం కానున్నారు. 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించి తగు సాయం చేయాలని కోరనున్నారు. దీనిపై సన్నాహకంగా ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ గారు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సునీతను ఏమైనా చేస్తారనే భయం నాలో ఉంది

● అవినాశ్ బెయిల్‌పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని వ్యాఖ్య ● వివేకా హత్య కేసులోని నిందితులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారన్న షర్మిల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ పై బయట ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా కూతురు సునీత ప్రాణాలకు కూడా రక్షణ లేదని షర్మిల అన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం తమలో ఉందని చెప్పారు. ఇటీవల తనకు కొన్ని విషయాలు తెలిశాయని... అవి తనను ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. సునీతకు ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. అవినాశ్ బెయిల్ రద్దు చేయాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ లో పలు విషయాలను పేర్కొందని షర్మిల తెలిపారు. విచారణ అధికారులను అవినాశ్ పిలిపించుకుని బెదిరించినట్టు అఫిడవిట్ లో ఉందని... తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాశ్ సంతకాలు చేయించినట్టు ఉందని చెప్పారు. అవినాశ్ బెయిల్ పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని అన్నారు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించినట్టు తప్పుడు రిపోర్టు ఇచ్చారని తెలిపారు. హత్య జరిగినప్పుడు ఘటనాస్థలిలో ఉన్నది అవవినాశ్ రెడ్డేనని చెప్పారు.



# గనుల బ్లాకులు వేలం,ఆపరేషనలైజేషన్‌పై పియం ముఖ్య కార్యదర్శి వీడియో సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి,3 ఏప్రిల్:దేశంలో గనుల బ్లాకులు వేలం మరియు ఆపరేషనలైజేషన్ అంశాలపై కెటగిరీ ఎ లోని 10 రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి ప్రమోద్ కుమార్ మిశ్రా గురువారం ఢిల్లీ నుండి వీడియో సమావేశం నిర్వహించారు.దేశంలోని 21 రాష్ట్రాల్లో గనులకు సంబంధించిన రాష్ట్రాలను ఎబిసి అనే మూడు కేటగిరీలుగా విభజించగా ఎ కేటగిరీలోని ఒడిస్సా,కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర,గుజరాత్, ఝార్ఖండ్,చత్తీస్ ఘడ్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సిఎస్ లతో పియం ముఖ్య కార్యదర్శి పికె మిశ్రా వీడియో సమావేశం ద్వారా ఆయా మినరల్ బ్లాకుల వేలం మరియు ఆపరేషనలైజేషన్ కు సంబంధించి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలు ఇతర అంశాలపై సమీక్షించారు.అంతేగాక వీటికి సంబంధించి పర్యావరణ సంబంధిత అంశాలను కూడా ఆయన సమీక్షించచారు.ఇందుకు సంబంధించిన ప్రక్రియనంతటినీ వేగవంతంగా పూర్తి చేసేందుకు సిఎస్ లు అవసరమైన చర్యలు తీసుకోవాలని పియం ముఖ్య కార్యదర్శి పికె మిశ్రా సిఎస్ లను ఆదేశించారు.ఈవీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన మినరల్ బ్లాకుల వేలం,ఆపరేషనలైజేషన్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలను వివరించారు.ఈసమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా,గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పిసిసిఎఫ్ అజయ్ కుమార్ నాయక్,అదనవు పిసిసిఎఫ్ రాహుల్ పాండే,ఎపి పిసిబి సభ్య కార్యదర్శి శ్రీశరవణన్ తదితరులు పాల్గొన్నారు.

# కిలారు అరుణ కుమారికి ప్రముఖుల నివాళి

### కిలారు కుటుంబాన్ని ఓదార్చిన నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నూకారపు సూర్యప్రకాశ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ నాయకులు కిలారు దిలీప్ మాతృమూర్తి కిలారు అరుణ కుమారికి ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. నేటి దినపత్రిక సూర్య చైర్మన్ నుకారవు సూర్యప్రకాశ రావు కిలారు అరుణకుమారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గురువారం హైదరాబాద్‌లోని దస్పల్లా హోటల్‌లో పెద్దకర్మ జరిగింది. ఈ





సందర్భంగా కుమారులు కిలారు ప్రదీప్, కిలారు దిలీప్, కుమార్తె శ్రీ లక్ష్మి లను ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. సినీ నటులు మురళీమోహన్, మాజీ పార్లమెంట్ సభ్యులు కావూరి సాంబశివరావు, నామా నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వరరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, డాక్టర్ పార్థసారథి, రామకృష్ణారెడ్డి, ఈనాడు సంస్థల అధినేత కిరణ్, మార్గదర్శి అధినేత శైలజ, రామోజీ ఫిలిం సిటీ ఎండి చెరుకు విజయేశ్వరి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, శ్రీనివాస్ నాయుడు, బిజెపి నాయకులు అట్లూరి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు నరసింహా రాజనరసింహలు కిలారు అరుణ కుమారి చిత్రపటం వద్ద పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.





### ఎయిర్ ట్యాక్సీ తయారు చేసిన అభిరామ్‌కు

# సీఎం చంద్రబాబు అభినందన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబును గుంటూరుకు చెందిన మ్యాగ్నమ్ వింగ్స్ సీఈఓ అభిరామ్ చావా కలిశారు. ఇటీవల తాను తయారుచేసిన ఎయిర్ ట్యాక్సీ గురించి సచివాలయంలో సీఎంను కలిసి వివరించారు. ఈ సందర్భంగా అభిరామ్ను సీఎం అభినందించారు. ఎయిర్ ట్యాక్సీ వివరాలు, సెక్యూరిటీ ఫీచర్స్, తయారీకి అయిన ఖర్చు వంటి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెండుసీట్ల సామర్థ్యంతో ఈ ఎయిర్ ట్యాక్సీని తయారు చేశానని అభిరామ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు సివిల్ ఏవియేషన్ అనుమతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పరంగా కేంద్రంతో మాట్లాడి సహకారం అందిస్తామని సీఎం అన్నారు. ఈ పరిశోధనలు కొనసాగించాలని అభిరామ్కు సీఎం సూచించారు.

# తిరుపతి - పళని మధ్య ఆర్టీసీ సర్వీసు ప్రారంభం

ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి-పళని ఆధ్యాత్మిక క్షేత్రాల మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువారం ప్రారంభించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంపప్రసాద్ రెడ్డి గారితో కలిసి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో తమిళనాడులో షష్ట షణ్ముఖ యాత్ర చేపట్టాను. యాత్రలో భాగంగా పళని కొండపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నాను. ఈ సందర్భంగా అక్కడి భక్తులు పళని నుంచి తిరుపతికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తోందని, రెండు, మూడు బస్సులు మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తమిళనాడు స్టేట్ కందన్ ఛారిటబుల్ ట్రస్ట్, పళని టౌన్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు శ్రీ బాలాజీ, శ్రీ సుబ్రహ్మణ్యం గారు వినతి పత్రం అందించారు. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లగా... ఆ మురగన్ ఆశీస్సులతో అరగంటలోనే అనుమతి లభించింది.

**505 కిలోమీటర్లు... 680 రూపాయలు**

కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో తిరుపతి- పళని మధ్య రెండు లగ్జరీ బస్సులతో సర్వీసులు ప్రారంభించాం. తిరుపతి



నుంచి పళనికి, పళని నుంచి తిరుపతికి ఒకే సమయంలో ఈ రెండు బస్సులు మొదలవుతాయి. 505 కిలోమీటర్ల ఈ ప్రయాణం దాదావు 11 గంటలపాటు సాగుతుంది. తిరుపతి నుంచి రాత్ర 8 గంటల సమయంలో మొదలైన బస్సు చిత్తూరు, క్రిష్ణగిరి, ధర్మపురి మీదుగా ఉదయం 7 గంటల సమయంలో పళని చేరుకుంటుంది.

అలాగే పళని నుంచి రాత్ర 8 గంటల సమయంలో మొదలైన బస్సు తిరుపతికి ఉదయం 7 గంటల సమయంలో చేరుకుంటుంది. భద్రతతో కూడిన ప్రయాణం ఇవ్వాలని ఈ సర్వీసులను ప్రారంభించాం. పెద్దలకు రూ.680, చిన్నపిల్లలకు రూ. 380గా టికెట్ ధరలు నిర్ణయించారు. ఇది కలియుగ దైవం వెంకన్న భక్తులకు, అలాగే మురగన్ ఆరాధించే భక్తులకు అనుసంధానంగా నిలుస్తుందని అన్నారు.

**భక్తుల అభీష్టం మేరకు బస్ సర్వీసు : శ్రీ మండిపల్లి రాంపప్రసాద్ రెడ్డి గారు రవాణా శాఖ మంత్రి**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంపప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ తిరుపతి – పళని రెండు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు. ఈ రెండు క్షేత్రాలను కలువుతూ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. భక్తుల అభీష్టం మేరకు ఈ సర్వీసును అందించడం వల్ల అందరికీ మేలు కలుగుతోంది. రెండు రాష్ట్రాల భక్తుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పాటుకు ఇది బాటలు వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, శాసనమండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు, తిరుపతి శాసనసభ్యులు శ్రీ ఆరణి శ్రీనివాసులు గారు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ శ్రీ కొనకళ్ల నారాయణరావు గారు, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్ గారు, ఆర్టీసీ ఎండీ శ్రీ ద్వారకా తిరుమలరావు గారు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం 2.0తో నాటుసారా రహిత రాష్ట్రం

- నాటు సారా రహితంగా ఏడు గ్రామాలు ప్రకటించేందుకు సిద్ధం
- నాటు సారా పై 14405 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వండి



నవోదయం 2.0తో నాటుసారా రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దటమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్దేవ్ శర్మ స్పష్టం చేసారు. నవోదయం 2.0 కార్యక్రమం మరింత దృఢంగా అమలు చేసే క్రమంలో గురువారం మంగళగిరి కమీషనర్ కార్యాలయం నుంచి రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష నిర్వహించి, ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై సమీక్షించడంతో పాటు తదుపరి దశలో అమలు చేయాల్సిన ఎన్ఫోర్స్మెంట్ చర్యలను నిర్దేశించారు. ఐదు దశలుగా రూపొందించబడిన నవోదయం 2.0 కార్యక్రమం రాష్ట్రంలో ఇడీ మద్యాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు రూపొందించబడిందని ఈ సందర్భంగా నిశాంత్ తెలిపారు. ఉత్పత్తి, నిల్వ, వినియోగాన్ని అరికట్టడమే కాకుండా, దీనివల్ల ప్రజలకు కలిగే ఆరోగ్య సమస్యలు, ఆర్థిక నష్టం వంటి దుష్పరిణామాలపై అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ముఖ్యంగా, పేద ప్రజల్లో దీనివల్ల కలిగే ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రాధాన్యతతో అమలు చేస్తోంది. అదే విధంగా, ఇడీ మద్యం వ్యాపారంతో జీవనోపాధి పొందుతున్నవారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ లక్ష్యం నెరవేరేందుకు ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రజల సహకారం కూడా కీలకం. ప్రారంభ దశలో, ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖ రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖలు మరియు ఎన్జీవోలు సమన్వయంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. గ్రామ స్థాయి, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, గ్రామ సభలు నిర్వహించి, ఇడీ మద్యవు ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రచార రథాలు రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ 14405 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రజలు ఎక్కడైనా అక్రమ మద్యం వ్యాపారం జరుగుతుంటే తెలియజేయడానికి వీలు కల్పించాయి. కళా జాతాలు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 378 ప్రదర్శనలు నిర్వహించాయి. అలాగే, ఇడీ మద్యం వల్ల కలిగే నష్టాలను వివరించే రెండు అవగాహన వీడియోలు రూపొందించి, సోషల్ మీడియా, కేబుల్ టీవీలు, సినిమా థియేటర్లలో ప్రసారం చేస్తున్నారు. 2025 ఫిబ్రవరి 19 న ప్రారంభమైనప్పటి నుండి నవోదయం 2.0 ద్వారా గణనీయమైన పురోగతి సాధించామని రాహుల్ దేవ్ శర్మ స్పష్టం చేసారు. ఇప్పటివరకు 2,273 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 80,601 మంది ప్రజలు పాల్గొన్నారు. 1,100 జాగరీ వ్యాపారులు గుర్తించబడ్డారు, 10,049 మందికి బైండ్ ఓవర్ పెట్టబడింది, 1,181 కేసులు నమోదు చేయబడ్డాయి, 1,118 మందిని అరెస్ట్ చేశారు. ఇప్పటివరకు 57,575 లీటర్ల ఇడీ మద్యం స్వాధీనం, 2,80,063 లీటర్ల ఫెర్మెంటెడ్ జాగరీ వాష్ నాశనం చేయబడింది. 1,682 కిలోల జాగరీ స్వాధీనం, 56 వాహనాలు సీజ్, 52 మంది జాగరీ వ్యాపారులపై కేసులు నమోదు, 23 మంది అరెస్ట్ అయ్యారు. 50 మంది బాండ్ ఉల్లంఘించినందుకు ₹5,75,000 జరిమానా విధించబడింది. ఏడు గ్రామాలు పూర్తిగా ఇడీ మద్యం రహిత గ్రామాలుగా ప్రకటించేందుకు సి ఉన్నాయి.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా, శ్నిశాంత్ కుమార్, రాహుల్దేవ్ శర్మ మాట్లాడుతూ అధికారులు అన్ని పెండింగ్ అవగాహన కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పుడు కార్యాచరణ దశ ప్రారంభమైనందున, నేర నియంత్రణ పై దృష్టి సారించాలని సూచించారు. సి క్లాస్ గ్రామాల సంఖ్య తగ్గించాలని, ఇడీ మద్యం రహిత గ్రామంగా ప్రకటించే ముందు పూర్తిగా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పునరావృత నేరస్తులను పి డి చట్టం కింద నిర్బంధించాలి. రిటైల్ మద్యం దుకాణాలు, బార్లలో మద్య నాణ్యతను పరిశీలించేందుకు సాంపిల్స్ సేకరించాలి. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దాడులు, అక్రమ ముడిసరుకు సరఫరాదారులపై చర్యలు, ఇడీ మద్యం తయారీ దందాను నిర్మూలించేందుకు ముందుకు వెళ్ళనున్నామని నిశాంత్ కుమార్, రాహుల్దేవ్ శర్మ అన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఇతర శాఖలతో కలిసి, రాష్ట్రాన్ని పూర్తిగా నాటుసారా నుండి విముక్తం చేయడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది.

# రామానాయుడు స్టూడియో భూ కేటాయింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- భూమి వినియోగ నిబంధనల ఉల్లంఘనకు వ్యతిరేకంగా కఠిన చర్యలు
- 34.44 ఎకరాల భూమిలో 15.17 ఎకరాల భూభాగం రద్దు
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా ఉత్తర్వులు

ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధానప్రతినిధి : సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్కు విశాఖలో కేటాయించిన 34.44 ఎకరాల భూమిలో 15.17 ఎకరాల భూభాగాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా ఉత్తర్వులు జారీచేశారు. విశాఖపట్నం రూరల్ మండలం మధురవాడ గ్రామం,సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్కు కేటాయించిన భూమి వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం 34.44 ఎకరాల భూమిని ఫిల్మ్ స్టూడియో, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి కోసం కేటాయించగా, సంస్థ తాజాగా 15.17 ఎకరాల భూమిని నివాస యాజమాన్యంగా మార్చేందుకు అనుమతి కోరింది. ఈ భూమి 13 సెప్టెంబర్ 2003న విడుదలైన ....963 ద్వారా కేటాయించబడింది. భూమిని కేవలం ఫిల్మ్ స్టూడియో అభివృద్ధి, అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం ఉపయోగించాలనే నిబంధనలు విధించబడ్డాయి. అనంతరం, 5 జనవరి 2010న డాక్యుమెంట్ నం.16/2010 ప్రకారం రిజిస్ట్రేషన్ డీడ్ కూడా జారీ చేయబడింది. అయినప్పటికీ, సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ 15.17 ఎకరాల భూమిని నివాస యాజమాన్యంగా మార్చేందుకు 2 మార్చి 2023న జివిఎంసీకి దరఖాస్తు సమర్పించింది.ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు స్పెషల్ లీవ్ పిటిషన్ నం.1890/2024లో 9 ఫిబ్రవరి 2024న తీర్పు ఇచ్చింది. కోర్టు తాత్కాలిక ఉత్తర్వుల్లో భూమిని అసలు కేటాయించిన ప్రయోజనానికి విరుద్ధంగా వినియోగించరాదని స్పష్టం చేసింది. దీంతో, ప్రభుత్వం ఈ భూమి వినియోగ నిబంధనల ఉల్లంఘనపై సమీక్షించి, సంస్థ భూవినియోగ పరిమితులను తక్కువ చేసేందుకు ప్రయత్నించిందని తేల్చింది.-24 ప్రకారం, భూమి వినియోగ పరిమితిని మార్చే హక్కు కేవలం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. జిల్లా స్థాయి అధికారులకు భూమి వినియోగ విధానాలను మార్చే అధికారం లేదని స్పష్టంగా పేర్కొంది. భూమి ప్రజా ప్రయోజనానికి అనుగుణంగా చిత్ర పరిశ్రమ అభివృద్ధికి మాత్రమే వినియోగించాలనే ప్రభుత్వ ఉద్దేశానికి విరుద్ధంగా, సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ నివాస యాజమాన్యానికి అనుమతి కోరడం స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనగా గుర్తించబడింది.ఈ అంశాన్ని పరిశీలించిన ప్రభుత్వం, సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్కు కేటాయించిన 34.44 ఎకరాల భూమిలో 15.17 ఎకరాల భూభాగాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. మిగిలిన భూమిపై నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం, భూమి కేటాయింపులో నిబంధనలు ఉల్లంఘిస్తే, దానిని రద్దు చేసి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని వెల్లడించబడింది.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం, వైసీడీఏ జివిఎంసీ వంటి సంస్థలు భూమి వినియోగ మార్పు దరఖాస్తులను ఆమోదించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. విశాఖపట్నం జిల్లా కలెక్టర్, సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్కి 15.17 ఎకరాల భూమిపై షోకాజ్ నోటీసు జారీ చేయాలని, భూమి రద్దుపై తుది నిర్ణయం తీసుకునే




ముందు సంస్థకు సముచిత సమయం ఇచ్చి, వారి వాదన వినిపించే అవకాశం కల్పించాలనే సూచనలు ఇచ్చింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ తుది చర్యలు తీసుకుని, వాటి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, భూమి వినియోగ నిబంధనల ఉల్లంఘనకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా భూ కేటాయింపులపై సరైన నియంత్రణ తీసుకురావాలని స్పష్టమైంది.

# పశ్చిమ నియోజకవర్గంపై సుజనా చౌదరి ఫోకస్

### నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి , పొంగూరు నారాయణ, సత్య కుమార్‌లతో కలసి సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పశ్చిమ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక చర్యలను చేపడుతున్నారు. తన ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు ప్రత్యేక దృష్టి సారించారు.మున్సిపల్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ సంబంధిత అధికారులతో గురువారంపశ్చిమ అభివృద్ధిపై తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సుజనా ఫౌండేషన్ అడ్వైజర్ వేజెండ్ల శ్రీనివాసరావు పశ్చిమంలోని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని చేయవలసిన అభివృద్ధి పనులను, ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద నిత్యం ఏర్పడే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నైజాం గేటు వద్ద అండర్ పాస్, కేదారేశ్వరపేట నుంచి పాల ప్రాజెక్టు వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం, మీసాల రాజారావు బ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ వరకు బీ ఆర్ టీ ఎస్ రోడ్డు విస్తరణ, షాదీ ఖానాల అభివృద్ధి, కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఏలూరు కాలువ, బందర్ కాలువ గట్టుల సుందరీ కరణ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీల నిర్మాణం ఇల్లు లేని నిరుపేదలకు టిడ్కో ఇల్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ ను కోరగా పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని అన్నారు. ఎంఎల్ఏ సుజనా చౌదరి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో మునిసిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, ఎండోమెంట్ లో చేయగలిగిన అంశాలపై చర్చించామన్నారు. 4 ను మొదలుపెట్టి అమలు చేసేలా విధానాలు తెచ్చారు నియోజక వర్గం లో రోజువారీ సమస్యలు సుజన మిత్ర లు చేస్తారు.. అలాగే మేజర్ అన్ని అంశాలు మంత్రులు కూడా సహకారం చేస్తారు..వెస్ట్ ను బెస్ట్ గా చేస్తానని మాటిచ్చాను... చేస్తాను... చేసి చూపిస్తాను. ఇంద్రకీలాద్రి అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులకు టెక్నికల్ టీం కనకదుర్గ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి చేపట్టబోయే పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయం, పశ్చిమ లోని ఇతర ఆలయాల అభివృద్ధికి నివేదిక సిద్ధం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , దేవాదాయ శాఖ , ఎమ్మెల్యే సుజనా చౌదరి అందరం ఇంద్రకీలాద్రి అభివృద్ధికి పనిచేస్తున్నామన్నారు. భవిష్యత్తులో భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ లో పలు సూచన చేసామన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలను దృష్టిలో పెట్టుకొని ఐదు కోట్ల పైన రాబడి వచ్చే దేవాలయాలను అభివృద్ధి పరుస్తామన్నారు.. రెండో ఘాట్ రోడ్, మల్టీ లెవెల్ పార్కింగ్, క్యూలైన్ల ఆధునీకరణ , ఎలివేటెడ్ క్యూ లైన్ల నిర్మాణం తదితర అంశాలను ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామన్నారు వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రయత్నం చేస్తున్నారన్నారు. రోగులకు వైద్యం అందించే విషయంలో సుజనా చౌదరి చేసే ప్రయత్నాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు డిజిటల్ వ్యసనాలకు లోను కాకుండా నషా ముక్త్ విధానాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. పశ్చిమ లోని ప్రభుత్వ స్థలాలని గుర్తించి క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. . పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు 12 లకు మెడికల్ అధికారులను సుజనా ఫౌండేషన్ అంబులెన్స్ లకు అనుసంధానం చేయడం గురించి పరిశీలిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను 50% ప్రజలకు పూర్తి చేశామని 1% అనుమానిత కేసులను గుర్తించామన్నారు. సుజనా చౌదరి ప్రారంభించబోయే సుజనా సంచార వైద్యశాలలకు పూర్తి సహకారం అందిస్తామని ఈ వినూత్న కార్యక్రమాన్ని పలు నియోజకవర్గాల్లో అమలు చేసేలా చర్యలు చేపడతామన్నారు.ఆయుష్ మీద కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , కోగంటి రామారావు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ బి పాండురంగారావు, సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్ , హరీష్, టెక్నికల్ టీం సభ్యులు బోరా శ్రీనివాస్ నాయుడు,విఎంసి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
KARVETINAGARAM
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 03.07.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, D/NO 6/29-1,
Puttur Road, Karvetinagaram,
Chittoor District, Andhra Pradesh State,
Pin – 517582.
Phone No - 08577287001, 09188903970, 08138910065.
Email id - mgkar3740@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

सेन्ट बैंक होम फायनेन्स लिमिटेड
Cent Bank Home Finance Limited
सेन्ट्रल बैंक ऑफ इण्डिया की अनुषंगी Subsidiary of Central Bank of India
Ph. 022-69519315 - Email id : hr@cbhfl.com

నియామకం

CBHFL మా పాన్ ఇండియా శాఖలలో బహుళ ఉద్యోగాలను భర్తీ చేయడానికి డైనమిక్ మరియు అర్హత కలిగిన అభ్యర్థులను కోరుతోంది. ఆసక్తిగల అభ్యర్థులు ఉద్యోగాల వివరణలు, అర్హతలు మరియు ఇతర ప్రమాణాల కోసం వివరణాత్మక నోటిఫికేషన్‌ను చూడవచ్చు. మరిన్ని వివరాల కోసం మరియు దరఖాస్తు చేసుకోవడానికి, దయచేసి మా వెబ్‌సైట్ www.cbhfl.com ను సందర్శించండి:

మరిన్ని అనుబంధం మరియు సవరణలు, ఏదైనా ఉంటే, CBHFL వెబ్‌సైట్ www.cbhfl.com లో మాత్రమే ప్రచురించబడతాయి మరియు వార్తాపత్రికలలో కాదు.

దరఖాస్తు ప్రారంభ తేదీ 04/04/2025 నుండి మరియు దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ: 25/04/2025

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

వక్ఫ్ సవరణల బిల్లు ఇప్పుడు దేశమంతా ప్రధాన వార్తగా నిలిచింది. ఈ బిల్లును గత ఏడాది ఆగస్టులో లోక్సభలో ప్రవేశపెట్టారు. అయితే, దీనికి తీవ్రంగా వ్యతిరేకత ఎదురవడంతో, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 31 మంది సభ్యులతో కూడిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పరిశీలన కోసం పంపబడింది. కేంద్ర ప్రభుత్వం పాత వక్ఫ్ చట్టాన్ని సవరించి ఈ కొత్త బిల్లుతో వక్ఫ్ ఆస్తులను మరింత సమర్థవంతంగా వినియోగించేందుకు మాత్రమే ఈ మార్పు తెచ్చామని స్పష్టం చేసింది. అయితే, ఈ సంస్కరణల పేరుతో వక్ఫ్ ఆస్తు లపై నియంత్రణ పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమ–ర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఇస్లాం సంప్రదాయంలో, ముస్లిం సమాజ ప్రయోజనార్థం ఇచ్చే దానం లేదా విరాళాన్ని వక్ఫ్గా వ్యవహరిస్తారు. వక్ఫ్ ఆస్తులన్నీ భగవంతుని సొంతమని నమ్ముతారు, అందువల్ల వాటిని విక్రయించడం లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించడం అనుచితమని భావిస్తారు. ఈ ఆస్తులను నిర్వహించడానికి వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి. 1995లో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్టం ద్వారా ఈ బోర్డుల పనితీరు నియంత్రించబడింది. అయితే, ఈ చట్టంలో ఉన్న కొన్ని లోపాలను సరిచేయడానికి, మరియు వక్ఫ్ ఆస్తుల నిర్వహణను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చడానికి 2024లో సవరణ బిల్లు ప్రవేశపెట్టబడింది.
భారతదేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న వక్ఫ్ భూములను మసీదులు, మదర్సాలు,

## వక్ఫ్ చట్ట సంస్కరణ

శ్మశాన వాటికలు, అనాథాశ్రమాల నిర్మాణానికి వినియోగించారు. అయితే, వాటిలో అనేక భూములు ఆక్రమణకు గురయ్యాయి.భారతదేశంలో వక్ఫ్ సంప్రదాయం 12వ శతాబ్దంలో మధ్య ఆసియాకు చెందిన ముస్లిం పాలకులైన ఢిల్లీ సుల్తానుల కాలంలో ప్రారంభమైంది.ఈ ఆస్తుల నిర్వహణకు సంబంధించి, 1995 వక్ఫ్ చట్టం ప్రకారం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోర్డుల్లో ప్రభుత్వ ప్రతినిధులతో పాటు ముస్లిం సమాజ నాయకులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు, ఇస్లామిక్ పండితులు, వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో నిపు ణులు ఉంటారు.ప్రభుత్వం ప్రకారం, దేశంలోని వక్ఫ్ బోర్డులే అతిపెద్ద భూస్వాములుగా గుర్తించబడ్డాయి. దేశవ్యాప్తంగా సుమారు 8,72,351 వక్ఫ్ ఆస్తులు ఉన్నట్లు లెక్కించబడింది. ఇవన్నీ కలిపి 9.40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించాయి. వాటి మొత్తం విలువ సుమారు 1.20 లక్షల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. వక్ఫ్ బోర్డుల్లో అవినీతి పెరిగిన సమస్యగా మారిందని ముస్లిం సంఘాలు స్వయంగా అంగీకరిస్తున్నాయి. అనేక వక్ఫ్ బోర్డు సభ్యులు నిబంధనలను ధిక్కరించి ఆక్రమణదారులతో రాజీకి వెళున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అయితే, విమర్శకుల అభిప్రాయం ప్రకారం, ఈ ఆస్తుల్లో గణనీయమైన భాగం వ్యక్తు లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ విభాగాల చేతుల్లోకి వెళ్లిందని అంటున్నారు. భారతదేశంలో ముస్లిం సమాజంలోని ఆర్థిక, సామాజిక స్థితిగతులను విశ్లేషించేందుకు 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచార్ కమిటీ, తన నివేదికలో వక్ఫ్ చట్టంలో మార్పులు తేవడం అవసరమని సూచిం చింది. వక్ఫ్ బోర్డుల ఆధీనంలోని ఆస్తుల విలువకు తగినట్లుగా, వాటి ద్వారా వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉందని కమిటీ పేర్కొంది.వక్ఫ్ బోర్డుల ఆధీనం లోని భూములను సమర్థవంతంగా నిర్వహిస్తే, వాటి ద్వారా ఏటా సుమారు 1.20 లక్షల కోట్ల రూపాయల ఆదాయం పొందవచ్చని కమిటీ అంచనా వేసింది. కానీ ప్రస్తుతం అందుతున్న ఆదాయం కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమేనని, ఇది అత్యంత తక్కువగా ఉందని కొన్ని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

ఇప్పటి బిల్లులో ఉన్న సవరణలను గమనిస్తే , ముందుగా, వక్ఫ్ బోర్డులు పూర్తిగా ముస్లిం సభ్యులతోనే నిండి ఉండేవి. ఈ సవరణ ద్వారా, రాష్ట్ర వక్ఫ్ బోర్డులు మరి యు కేంద్ర వక్ఫ్ కౌన్సిల్లో ముస్లిమేతర సభ్యులను చేర్చడం ప్రతిపాదించ బడింది. ఇది ఈ సంస్థలలో విభిన్న వర్గాల ప్రతినిధ్యాన్ని పెంచుతుంది. వివాదాస్పద వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వడం ద్వారా, ఈ బిల్లు ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణను పెంచుతుంది. దీనివల్ల ఆస్తులపై ఉన్న వివాదాలను త్వరగా పరిష్కరించవచ్చు. వక్ఫ్ ట్రైబ్యునళ్ల నిర్ణయాలపై హైకోర్టులో అప్పీలు చేసుకునే అవకాశాన్ని ఈ బిల్లు అందిస్తుంది, తద్వారా ట్రైబ్యునళ్ల అధికారాలను పరిమితం చేస్తుంది. దీనివల్ల న్యాయపరమైన వ్యవస్థలో సమతుల్యత సాధించవచ్చు.

ఈ తాజా సవరణల వల్ల ముస్లిం సమాజం తమ మతపరమైన వ్యవహారాలను స్వతంత్రంగా నిర్వహించే హక్కును కోల్పోతుందని భావిస్తున్నారు. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను చేర్చడం, మత స్వాతంత్ర్యంపై దుష్ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి వివాదాస్పద వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం ఇవ్వడం ద్వారా, ముస్లిం సమాజం తమ ఆస్తులపై నియంత్రణ కోల్పోతుందని భావిస్తున్నారు. దీనివల్ల ఆస్తుల భద్రతపై అనిశ్చితి పెరుగుతుందని భావిస్తున్నారు.

వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ముస్లిమేతరులను చేర్చడం ద్వారా, ఈ సంస్థల పనితీరులో పారదర్శకత పెరుగుతుంది. విభిన్న వర్గాల ప్రతినిధ్యం ఉండడం వల్ల నిర్ణయాలు సమతుల్యంగా, న్యాయంగా ఉండే అవకాశముంది. దీనివల్ల అవినీతి తగ్గి, జవాబుదారీతనం పెరుగుతుంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను చేర్చడం ద్వారా, వివిధ మతాల మధ్య సమన్వయం, ఐక్యత పెరుగుతుంది. ఇది భారతదేశంలోని మత సామరస్యాన్ని బలోపేతం చేస్తుంది. ప్రభుత్వానికి వివాదాస్పద వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం ఇవ్వడం ద్వారా, ఆస్తులపై ఉన్న వివాదాలను త్వరగా, సమర్థవంతంగా పరిష్కరించవచ్చు. దీనివల్ల ఆస్తుల సద్వినియోగం సాధ్యపడుతుంది. వక్ఫ్ ట్రైబ్యునళ్ల నిర్ణయాలపై హైకోర్టులో అప్పీలు చేసుకునే అవకాశాన్ని అందించడం ద్వారా, న్యాయపరమైన వ్యవస్థలో సమతుల్యత సాధించవచ్చు. దీనివల్ల న్యాయ నిర్ణయాలు మరింత న్యాయంగా, సమర్థవంతంగా ఉండే అవకాశముంది. ఇవన్నీ కూడా ఈ బిల్లు వల్ల వచ్చే ప్రయోజనాలని ప్రభుత్వం గట్టిగ చెబుతూ ఉంది. ఈ వక్ఫ్ చట్టంతో దేశంలో వచ్చే మార్పులే ఈ రెండు వాదనల్లో ఏది సత్యమో నిరూపిస్తాయి.

# ఉద్యోగాల ఆశలు ఇక అడియాసలేనా?

- యువతకు సరిపడా ఉపాధి అవకాశాలు లేకపోవడం తీవ్రమైన సమస్య
- ఆటోమేషన్, టెక్నాలజీ విప్లవం, విద్యా వ్యవస్థ లోపాలు, సవరించాలి
- , ప్రభుత్వ విధానాల్లో అస్పష్టత, పెట్టుబడిదారుల ప్రోత్సాహం కరువే ఇబ్బంది
- మెగా ప్రాజెక్టులు, మౌలిక వసతులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెంచాలి
- అయినా కొత్తగా ఉద్యోగాలు తగినంతగా సృష్టించబడడం తగ్గింది




తేజస్వి
హైదరాబాద్

భారతదేశం యువత జనాభాలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా ఉంది. అయినప్పటికీ యువతకు సరిపడా ఉపాధి అవకాశాలు లేకపోవడం తీవ్రమైన సమస్యగా మారింది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపైనా , సామాజిక స్థితిగతులపైనా, రాజకీయ పరిస్థితులపైనా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. భారతదేశంలో ఆటోమేషన్, టెక్నాలజీ విప్లవం, విద్యా వ్యవస్థ లోపాలు, ప్రభుత్వ విధానాల్లో అస్పష్టత, పెట్టుబడిదారుల ప్రోత్సాహం లేకపోవడం వంటి అంశాల వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఆటోమేషన్ కారణంగా అనేక ఉద్యోగాలు మానవ శక్తికి బదులుగా రోబోట్స్, మిషన్ లెర్నింగ్, ఆటోమేటెడ్ మిషీన్స్ ద్వారా నిర్వహించబడుతున్నాయి. తయారీ రంగంలో కార్మిక అవసరం తగ్గిపోవడంతో వేలాది మంది ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. అదే విధంగా, భారతదేశ జనాభా రోజు రోజుకు పెరుగుతుండటంతో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నారు. కానీ, కొత్తగా ఉద్యోగాలు తగినంతగా సృష్టించబడడం లేదు.

చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాల సంక్షోభం కూడా యువత ఉపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. నోట్ల రద్దు, జి ఎస్ టి వంటి విధానాల ప్రభావంతో అనేక చిన్న తరహా వ్యాపారాలు మూతపడటంతో లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు. రాజకీయ అనిశ్చితి , విధాన పరమైన లోపాలు కూడా ఈ సమస్యను మరింత తీవ్రంగా మార్చాయి. ప్రభుత్వం కొత్త పెట్టుబడులను ప్రోత్సహించేందుకు సరైన విధానాలను అనుసరించకపోవడం, నైపుణ్యాభివృద్ధి కొరత, పరిశ్రమలకు సరైన మద్దతు అందకపోవడం వంటి అంశాలు యువత ఉద్యోగ భద్రతపై ప్రభావం చూపిస్తున్నాయి.

భారతదేశంలో తగిన పెట్టుబడులు, వనరులు ఉన్నప్పటికీ ఉపాధి ఎందుకు పెరగడం లేదు అనే ప్రశ్నకు సమాధానం అనేక కోణాల్లో చూడవచ్చు. మెగా ప్రాజెక్టులు, మౌలిక వసతుల పెరుగుదల, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) భారతదేశంలో పెరుగుతున్నప్పటికీ, ఇవి యువతకు ఉద్యోగ అవకాశాలను పెద్దగా పెంచలేక పోతున్నాయి. ఉదాహరణకు, పెద్ద ప్రాజెక్టులు, కర్మాగారాలు వచ్చినప్పటికీ ఇవి అధునాతన యంత్రాలు, ఆటోమేషన్ ద్వారా తక్కువ మంది పనివారితోనే పని చేయగలిగే స్థాయికి చేరుకుంటున్నాయి. దీంతో పెద్ద కంపెనీలు ఎక్కువ మందిని నియమించుకోవడానికి ఇష్టపడటం లేదు. కార్మిక చట్టాల పరిమితులు కూడా ఉపాధి అవకాశాలపై ప్రభావం చూపుతున్నాయి. కొన్ని కార్మిక చట్టాలు కంపెనీలపై భారం వేయడంతో, కంపెనీలు ఎక్కువ మంది ఉద్యోగులను నియమించేందుకు వెనుకాడుతున్నాయి. కాంట్రాక్ట్ లేబర్ పెరిగిపోవడం ఉద్యోగ భద్రతను మరింత దెబ్బతీస్తోంది. చిన్న తరహా పరిశ్రమలకు సరైన మద్దతు లేకపోవడం, బ్యాంకుల నుండి రుణాలు పొందడం కష్టమవడం వంటి అంశాలు కూడా ఉద్యోగాల పెరుగుదలపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.ఉపాధి అవకాశాల తగ్గుదల వల్ల భారత యువతపై అనేక ప్రభావాలు పడుతున్నాయి. ముఖ్యంగా, నిరుద్యోగంతో యువత మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ తమ లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారు. విదేశాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో, యువత భారత్ను విడిచి వెళ్లడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల బ్రెయిన్ డ్రెయిన్ సమస్య మరింత తీవ్రమవుతోంది. నిరుద్యోగితా సమస్య పెరిగిన కొద్దీ పేద , ధనిక వర్గాల మధ్య తేడా మరింత పెరుగుతోందిఉద్యోగం లేకుండా ఖాళీగా ఉండటం యువతను విధ్వంసకర మార్గాల వైపు నడిపిస్తోంది. యు–వత తన శక్తిని, సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోలేకపోవడంతో, సమాజానికి మేలు చేసే మార్గాలను వదిలేసి అనర్థకమైన జీవనశైలిని అవలంబిస్తున్నారు. కృషితో విజయాన్ని సాధించాలనే ఉద్దేశం లేకుండా, తాత్కాలిక సుఖాలను ఆశ్రయిస్తూ తమ జీవితాలను పాడుచేసుకుంటున్నారు.ఉద్యోగాలు లేకపోవడంతో కొంతమంది యువత పెడదోవ పడుతున్నారు. దొంగతనాలు, మాఫియా కార్యకలాపాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

ఉద్యోగం లేకపోవడం వల్ల యువతలో భవిష్యత్పై నమ్మకం తగ్గిపోతోంది. కుటుంబ సభ్యుల ఒత్తిడితో పాటు, సమాజంలో తాము ఎందుకు స్థిరపడలేకపోతున్నామనే ఆలోచన వారిలో నిరాశను పెంచుతోంది. ఈ నిరాశ తీవ్ర స్థాయికి చేరినప్పుడు, వారు తగిన మార్గాన్ని అన్వేషించకుండా తప్పుదోవ పట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మానసిక ఒత్తిడితో డిప్రెషన్, ఆత్మహత్యాప్రయత్నాలు కూడా పెరుగుతున్నాయి. నిరుద్యోగ యువత సమయాన్ని విలువైనదిగా కాకుండా వ్యర్థంగా గడిపే అలవాటును పెంచుకుంటున్నారు. వారి జీవితంలో ఎలాంటి లక్ష్యం లేకపోవడం, ఏదైనా సాధించాలనే తపన లేకపోవడం వారిని తక్కువ సమయానికే ఆనందాన్ని కలిగించే మార్గాల వైపు నడిపిస్తోంది. మద్యం, సిగరెట్, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడడం ద్వారా వారు తమ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచన వారిని సరైన మార్గం నుండి భ్రమితుల్ని చేస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, మెట్రో నగరాల్లో యువత మాఫియా కార్యకలాపాలకు చేరే ఘటనలు పెరుగుతున్నాయి.

యువత దేశ భవిష్యత్తు. కానీ, వారు నిరుద్యోగితా వలన తప్పుదోవ పట్టి, అసాంఘిక కార్యకలాపాలకు లోనైతే, అది మొత్తం సమాజానికే ప్రమాదకరం. కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయి, వారి తల్లిదండ్రులు మానసిక క్షోభ అనుభవిస్తారు. ఒకసారి యువత దారితప్పితే, తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టం.

ఈ సమస్యను అధిగమించేందుకు అనేక పరిష్కార మార్గాలు ఉన్నాయి. యువతను కొత్త డిమాండ్ ఉన్న నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వాలి. వృత్తి విద్యకు (వొకేషనల్ ట్రెయినింగ్ ) ప్రాధాన్యత ఇవ్వాలి. యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి సరైన మద్దతు ఇవ్వాలి. కొత్త వ్యాపారాల కోసం బ్యాంక్ రుణాలు, పెట్టుబడుల మద్దతు పెంచాలి. ప్రభుత్వ విధానాలలో మార్పులు చేసి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సబ్సిడీలు అందించాలి. మెరుగైన ఉద్యోగ భద్రత కలిగించే విధానాలను ప్రవేశపెట్టాలి. 'మెకిన్ ఇండియా ' వంటి పథకాలను మరింత బలోపేతం చేయాలి. స్థానిక పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగావకాశాలను పెంచాలి.

# సత్ఫలితాల వైపు... విద్యా విధానాలలో మార్పు

వి వి రమణ నాయక్
8919862019

- దేశ సౌభాగ్యాన్ని, సంక్షేమాన్ని, భద్రతను నిర్ధారించేది 'విద్యయే'
- జాతి పునర్నిర్మాణం పాఠశాలలు, కళాశాలలో నుండి బయటకు వచ్చే విద్యార్థులతోనే
- విద్యా ప్రమాణాలు ఆశించినంతగా లేదంటున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వే
- విద్యార్థులలో నైపుణ్యత క్షీణత ఉందంటున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి
- సమూలంగా మార్పులు చేసి విద్యావిధానాలలో సంస్కరణలకు శ్రీకారం జరగాలి

దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపొందుతుందనేది సత్య వాక్కు అనేందుకు ఆశ్చర్యమేమీ లేదు. శాస్త్ర సాంకేతికత ఆధారంగా ముందుకెళుతున్న నేటి ప్రపంచంలో 'విద్యయే' ఆ దేశ సౌభాగ్యాన్ని, సంక్షేమాన్ని, భద్రతను నిర్ధారిస్తుంది. అందుకనే ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణు బాంబులు వేసిన మళ్లీ పునర్నిర్మాణం చేసుకోగలం, దానికి ఉదాహరణయే నేటి జపాన్ మరియు ఏ దేశంలో అయితే విద్యా వ్యవస్థను నాశనం చేస్తామో.. ఆ దేశం శతాబ్దాల తరబడి అభివృద్ధి వైపు పయనించదనేది మేధావుల అభిప్రాయం.

అందుకనే మన జాతి పునర్నిర్మాణము చెందాలంటే మన పాఠశాలలు, కళాశాలలో నుండి బయటకు వచ్చే విద్యార్థుల యొక్క గుణాత్మకతపై ఆధారపడి ఉంటుంది. ఈ దశగానే మన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయి నుండి గుణాత్మక విద్యను అందించడానికి ప్రస్తుతం విద్యా విధానాలలో అనేక రకాల మార్పులను చేసి పాఠశాల విద్యా బలోపేతానికి కృషి చేస్తుంది. ఇందులో భాగంగానే నూతన విద్యా సంవత్సరానికి ఐదు రకాల బడులు విధానాన్ని తీసుకొచ్చే క్రమంలో అనేక రకాల సంస్కరణలకు పునాది వేయడం జరుగుతుంది.

ప్రతి సంవత్సరం నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు ఆశించినంతగా లేదని జాతీయ సగటు కంటే మూడవ తరగతి విద్యార్థులు 5 శాతం నుంచి 8 శాతం వరకు వారి విద్యా లక్ష్యాల పరంగా తక్కువగా ఉన్నదని తెలియజేయటం జరుగుతుంది. పై తరగతులలో ఈ అంతరం మరింత ఎక్కువగా కనబడుతుంది. అసర్ 2024 నివేదిక సైతం రాష్ట్రంలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి నైపుణ్యాలనేది విద్యార్థులలో క్షీణతయే కనబడుతుందని ప్రకటించింది. ఇలాంటి పరిస్థితులకు ధీటుగా పాఠశాలలను సమూలంగా మార్పులు చేసి విద్యావిధానాలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టేందుకు సమాయత్తం అవుతుంది మన ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ.

విద్యా లక్ష్యాల సాధనలో ఎదురయ్యే సమస్యలను అధిగమించెందుకు విద్యాశాఖ తీసుకొచ్చే నూతన సంస్కరణలలో భాగంగా 117 జీవోను అనుసరించి ఇప్పటివరకు జరిగిన మార్పులు సరైన ప్రతిఫలాన్ని ఇవ్వలేకపోతున్నదని భావించడం మరియు కొన్ని వర్గాల నుండి వ్యతిరేక భావనలు రావడం వలన, ప్రస్తుతం దీనిని రద్దుచేసి మరింత సంస్కరణల వైపు విద్యాశాఖ అడుగులేయడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ఐదు రకాల బడుల విధానాన్ని అందుబాటులోకి తీసుకు రావడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతుంది. సాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, బేసి ప్రైమరీ స్కూల్స్, మోడల్ ప్రైమరీ స్కూల్స్, ఉన్నత పాఠశాలలు వీటిలో ఉంటుంది.

అందులో భాగంగానే విద్యార్థులకు గుణాత్మక విద్యను పెంపొందింప చేసే ఉద్దేశంతో 'మోడల్ ప్రైమరీ స్కూల్స్' విద్యా విధానాన్ని విద్యాశాఖ తీసుకురావడం జరిగింది. 45 నుండి 60 మంది విద్యార్థులున్న ప్రతి పాఠశాలను మోడల్ పాఠశాలలుగా గుర్తించటం జరుగుతుంది. అలాంటి పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయుల చొప్పున ఆ పాఠశాలలకు కేటాయించి ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క ఉపాధ్యాయుడును ఉంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ప్రతి విద్యార్థికి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. దీనివలన విద్యార్థులకు గుణాత్మక విద్య అందడమే కాకుండా ప్రస్తుత కాలానుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుంది. ప్రస్తుతం సుమారు 12 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. అక్కడ అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిరోజు ఆ ఉపాధ్యాయుడు 18 రకాల సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది. 60 మంది లోపు ఉన్న కొన్ని పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి ప్రతిరోజు 9 రకాల సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి నెలకొన్న తరుణంలో అక్కడ క్వాలిటీ ఎడ్యుకేషన్ విద్యార్థులకు అందడం అనేది ఎండమావుల నుండి నీటిని ఆశించినట్లే అవుతుందనే అభిప్రాయం కలుగుతుంది. విద్యార్థుల వెనుకబాటుతనానికి ఇదొక ప్రధాన కారణంగా భావిస్తుంది ప్రభుత్వం.

కాబట్టి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి రాష్ట్ర విద్యాశాఖ మోడల్ స్కూల్ విధానాన్ని పేద విద్యార్థుల కోసం మరియు రాష్ట్ర భవిష్యత్తు కోసం సమాజానికి అందుబాటులో తీసుకురావడం జరిగింది. దీనివలన ఒక్క ఉపాధ్యాయుడే అన్నేసి రకాల సబ్జెక్టులను బోధించాల్సిన అవసరం లేకుండా తను ఏ సబ్జెక్టులో అయితే నిష్ణాతుడై ఉంటే ఆ సబ్జెక్టునే బోధించి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడానికి ప్రయత్నాలు చేయుటకు, ప్రభుత్వం తగు ప్రణాళికలు రూపొందిస్తుంది అని చెప్పేందుకు ఎటువంటి అతిశయోక్తి లేదు.




కొన్ని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటున్న సందర్భాలలో సబ్జెక్టు టీచర్స్ చే కాకుండా ప్రైమరీ టీచర్స్ చే బోధన జరుగుతున్న విధానాన్ని గుర్తించిన విద్యా శాఖ, ఇలాంటి లోపాలను సరిదిద్దే ఉద్దేశంతో ఇక మీదట అటువంటి సందర్భాలలో ఆ విద్యార్థులకు ప్రైమరీ టీచర్స్ చే కాకుండా, సబ్జెక్ట్ టీచర్స్ చే బోధన అందించటానికి వారిని సమీపంలోని హై స్కూల్స్ లో చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది. ఇలా చేయడం వలన ఆ విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లచే బోధన అందుతుంది. దీనితో వారికి క్వాలిటీ విద్య అందుతుందనే అభిప్రాయం కలుగుతుంది విద్యావేత్తలకు. ఈ విధానము కూడా పాఠశాల కమిటీ మెంబర్లైన వారి తల్లిదండ్రుల ఇష్టప్రకారమూతోనే ఉన్నత పాఠశాలలకు సర్దుబాటు చేయడానికి ప్రణాళికలు రచించారు.

విద్యా విధానాలలో తీసుకొస్తున్న మార్పులలో భాగంగా 'విద్యా శక్తి' కార్యక్రమము ఒకటి. దీని వలన విద్యార్థులకు ' హైబ్రిడ్ లర్నింగ్ ' నిర్వహిస్తారు. అనగా వెనుకబడిన విద్యార్థులను ముందు ఉంచడానికి వీరికి ఆన్లైన్ ద్వారా కానీ, ఆఫ్లైన్ ద్వారా కానీ తరగతులు చెప్పించటానికి ఐ ఐ టి మద్రాస్ వారితో విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు సైతం ఎంసెట్, జేఈఈ మెయిన్స్ లకు కోచింగ్ తరగతులను విద్యాశక్తి పేరుతో నిర్వహించటం జరుగుతుంది. ప్రస్తుతం కొన్నిచోట్ల పైలట్ ప్రాజెక్టు కింద సుమారు 1800 మందికి ఉన్నత విద్య అవకాశాల కోసం కోచింగ్ ఇప్పించడం జరుగుతుంది. రాబోయే రోజులలో ప్రతి కళాశాలలో ఇది అందుబాటులోకి వస్తుందనే అభిప్రాయం కలుగుతుంది.

గ్లోబలైజేషన్లో భాగంగా ఇంగ్లీష్ ప్రాముఖ్యత ననుసరించి తప్పనిసరిగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాష నైపుణ్యం అవసరమని గుర్తించిన విద్యాశాఖ, ఆంగ్ల భాష కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు 'మిషన్ ఇంగ్లీష్ ఫ్లూయెన్సీ ' లాంటి కార్యక్రమములను నిర్వహించుటకు సమాయత్తమవుతున్నది. ప్రస్తుత కాలంలో ఈ పేద ప్రభుత్వ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ అనేది ఎంతో అవసరమైనదని విద్యా విశ్లేషకులు అభిప్రాయపడుతున్న ఈ తరుణంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అనేది హర్షించదగ్గ విషయంగా అభివర్ణించవచ్చు.కాలానుగుణంగా వచ్చే నూతన మార్పులను అందిపుచ్చు కునేందుకు విద్యార్థులను సంసిద్ధం చేయడం విద్యా లక్షణాలలో ఒకటి. అందుకనే ప్రస్తుత కాలంలో ఏఐయుగం ప్రవేశించిన పిదప దానిని అనుసరించి విద్యార్థి దశ నుండే డిజిటలి కరణకు అలవాటు చేయుటకు 'స్మార్ట్ క్లాస్ రూమ్స్' ను పెంచేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తుంది. అంతేకాకుండా డిజిటల్ అభ్యాసన సామర్థ్యాలను విద్యార్థులకు పెంపొందించేందుకు తగు ప్రణాళికలను విద్యా విధాన మార్పులలో భాగంగా తయారు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నదని, అకడమిక్ క్యాలెండర్స్ లో సైతం పొందుపరుస్తున్నదని విద్య శాఖ తెలుపుతుంది.

విద్య అనేది వ్యక్తి ఉపాధికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో, విద్యార్థి దశ నుండే వారికి కెరీర్ గైడెన్స్ ను అందించేందుకు విద్యాశాఖ పలు రకాల ఉద్యోగ, ఉపాధి అవకాశాల సమాచార విధానాన్ని విద్యార్థుల ముందుకు తీసుకువస్తుంది. దీనిలో భాగంగా ఇంజనీరింగ్ చదువు, ఏపీపీఎస్సీ పరీక్షల విధానం మరియు వాటిలో ఉన్న ఉద్యోగ రకాలు, యూపీఎస్సీ విధానం, బ్యాంకింగ్ మొదలైన ఉద్యోగాలు సాధించు విధానాలను విద్యార్థులకు తెలిపేందుకు వాటిని కెరీర్ గైడెన్స్ లో భాగంగా తరగతుల రూపంలో వివరించి వారిని లక్ష్య సాధన వైపు పంపెందుకు విధివిధానాలను విద్యాశాఖ రూపొందించుతున్నది. అంతేకాకుండా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా వారి ఆరోగ్య భద్రతల గురించి తగు జాగ్రత్తలను సూచిస్తూ వారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ' స్టూడెంట్ వెల్ బీయింగ్ ' ప్రోగ్రామ్స్ ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కొత్త అకాడమిక్ క్యాలెండర్ లో పొందుపరుస్తుంది.

అంతేకాకుండా ఈ మధ్యకాలంలో గంజాయి లాంటి డ్రగ్స్ సమాజంలో ప్రతి చోట చేరిపోవడంతో దాని ఫలితంగా పాఠశాల స్థాయి నుండే అనేక అనర్థాలకు బాల్యం గురవుతుందని భావించిన ప్రభుత్వం దీనిని రూపుమాపడానికి తగు ప్రణాళిక చేసింది. దీనిలో భాగంగా ' డ్రగ్స్ వద్దు బ్రో ' అనే పేరుతో విద్యాశాఖ ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా చేయడానికి తగు ఏర్పాట్లు చేసింది. దీనికి సంబంధించి ఇప్పటికే ' ఈగల్ క్లబ్ ' చురుకుగా తమ పనులు ప్రారంభించింది. దీనితో సమాజంలో మరియు యువతలో మార్పుకు తగు రీతిలో ఈగల్ క్లబ్ కృషి చేస్తుందనే అభిప్రాయం కలుగుతుంది నేటి సామాజికవేత్తలకు.

విద్య అంటే బోలెడన్ని పుస్తకాలు చదవడం, బట్టి పట్టడం, పరీక్షలు రాయడం కాదు. విద్య అంటే శీల నిర్మాణం. విద్య అంటే మానవులలో విలువలను పెంపొందించేది. మీరు అలాంటి విలువలను పెంపొందించుకుంటే అదే గొప్ప విద్య అని అంటారు ' గాంధీజీ '. అయినప్పటికీ ప్రస్తుత కాలంలో మన సమాజంలో విలువలు లోపిస్తున్నవి అనేది అక్షర సత్యం. ఆ విలువలు పతనం కాకుండా వాటిని విద్యార్థి దశ నుండి నిలబెట్టేందుకు తగు ప్రణాళికలను ఈ అకాడమిక్ క్యాలెండర్ లో పొందుపరచబడింది. దీనిలో భాగంగా సమాజ విలువలు, రాజ్యాంగ విలువలు, స్త్రీ పురుష సమానత్వం లాంటి విలువలతో కూడిన తరగతులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గురువుతో నిర్వహిస్తుందనే విషయాలను విద్యాశాఖ తమ అకడమిక్ క్యాలెండర్ చర్చా వేదికల ద్వారా తెలియపరుస్తూ రూపొందించినవి. ఇలాంటి విషయాలను విశ్లేషించుకున్న విద్యావేత్తలు ఇంక మీదట పాఠశాల విద్యా విధానాలు అనేక మార్పులతో సత్ఫలితాలను పొందవచ్చని అభిప్రాయాలను వ్యక్తపరచక మానరు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## టెక్ ఎక్స్‌పిడిట్ పిచ్ డేలో 12 స్టార్టప్‌లు

హైదరాబాద్ : ఆన్ లైన్ గేమింగ్ వ్యాపారంలో ప్రముఖ టెక్-ఫస్ట్ సంస్థ గేమ్స్ 24x7, టెక్ ఎక్స్ పెడైట్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ పిచ్ డేని నిర్వహించింది, 12 అభివృద్ధి చెందుతున్న, టెక్-నేతృత్వంలోని స్టార్టప్‌లు తమ వినూత్న పరిష్కారాలను ప్రభుత్వ మరియు ప్రముఖ పెట్టుబడి దారుల ప్యానెల్ ముందు ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తోంది. ఎంచుకున్న స్టార్టప్‌లలో చోరియా, ఎంప్లీ. ఏఐ, గ్లోవా ట్రిక్స్, లియా ప్లస్ ఏఐ, గాబిఫై, ఆర్ఫికస్, కైరోవిజన్, చిట్టో, బి ఏబిల్ హెల్త్, నోహా.ఏఐ, స్పోడా, జీరోన్.ఏఐ ఉన్నాయి. వీటిలో బీఏబుల్ హెల్త్ హైదరాబాద్‌లో ఉంది. ఈ వ్యవస్థాపకులు భారతీయ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో ఆవిష్కరణకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గేమ్స్ s24x7 సహ-వ్యవస్థాపకుడు & కో- సిఈఓ భవిన్ పాండ్యా మాట్లాడుతూ, "భారత స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలోని ప్రతిభ యొక్క పరిపూర్ణ లోతు నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉంది మరియు టెక్ ఎక్స్ పిడిట్కి వచ్చిన అఖండమైన ప్రతిస్పందన నుండి స్పష్టంగా 24x7 రాష్ట్రాల నుండి పోటెత్తుతున్న అప్లికేషన్‌లతో మా Techm 24x7 సంభావ్యతను గుర్తించాము. ఉద్దేశ్యంతో నడిచే సంస్థలు సంబంధిత పరిశ్రమ నిపుణులు, మార్గదర్శకులు మరియు పెట్టుబడిదారులతో అర్థవంతంగా నిమగ్నమవ్వడానికి ఈ కార్య క్రమం ఒక వేదికను అందిస్తుంది మరియు వారి ఆలోచనలను స్కేల్ చేయడానికి మరియు వినూత్న పరిష్కారాలతో భారత దేశం యొక్క ప్రత్యేక సవాళ్లను అధిగమించడానికి, మేము సాంకేతికతలో జ్ఞాన సంపదను కూడగట్టుకున్నామన్నారు.

### గత ఆర్థిక ఏడాది టయోటా కిర్లోస్కర్ మోటార్ 28% వృద్ధి





బెంగళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ దేశంలో కంపెనీ వృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలిచిన ఒక ఆర్థిక సంవత్సరంలో అత్యధిక అమ్మకాలను ప్రకటించింది ఆర్థిక ఏడాది 24-25కి, టయోటా కిర్లోస్కర్ మోటా 3,37,148 యూనిట్లను విక్రయించింది. కంపెనీ మార్చి 2025లో బలమైన అమ్మకాలను నివేదించింది, 30,043 యూనిట్లు విక్రయించబడ్డాయి, గత సంవత్సరం ఇదే కాలంలో 27,180 యూనిట్లు విక్రయించబడిన దానితో పోలిస్తే 11% వృద్ధిని నమోదు చేసింది. మార్చి 2025లో జరిగిన మొత్తం అమ్మకాలలో, దేశీయ అమ్మకాలు 28,373 యూనిట్లుగా ఉన్నాయి, అయితే ఎగుమతులు 1,670 యూనిట్లను అందించాయి-విభాగాల్లో సమగ్ర వృద్ధిని మరింత హైలైట్ చేసిందన్నారు. సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ & ప్రాఫిట్ ఎన్‌హాన్స్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "ఎస్‌యూవీల ఎమ్పివిలు మరియు హైబ్రిడ్లను బలంగా మరియు స్థిరంగా స్వీకరించడం ద్వారా వృద్ధికి ఆజ్యం పోసిందన్నారు.

## జార?ండ్‌లో మారియట్ అరంగేట్రం



ఢిల్లీ : మారియట్ బోన్‌వోయ్ యొక్క 30కి పైగా అసాధారణ హోటల్ బ్రాండ్ల పోర్ట్ ఫోలియోలో భాగమైన కోర్ట్యార్డ్ బై మారియట్, ఈరోజు జార?ండ్‌లో మొదటి మారియట్ ఇంటర్నేషనల్ బ్రాండ్ ను మారియట్ రాంచీ ద్వారా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అద్భుతమైన రాక్ గార్డెన్ మరియు సుందరమైన కంకే డ్యామ్ కు ప్రసిద్ధి చెందిన రాష్ట్రంలోని అత్యంత డిమాండ్ ఉన్న ప్రాంతాలలో నెలకొని ఉన్న ఈ 111-గదుల హోటల్ శుద్ధి చేయబడిన జీవన మరియు ఆధునిక డిజైన్ను వివరిస్తుంది. "జార?ండ్ యొక్క శక్తివంతమైన, రాజధానిలో మారియట్ రాంచీలో మా మొదటి ప్రాంగణాన్ని ప్రారంభించడం ద్వారా భారతదేశంలో మా విస్తరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించడానికి మేము సంతోషిస్తున్నాము. పట్టణ శక్తి మరియు సహజ అందాల విశిష్ట సమ్మేళనాన్ని అందించే రాంచీ వంటి వాగ్దానమైన మార్కెట్లలోకి ప్రవేశించాలనే మా నిబద్ధతను ఈ ప్రయోగం నొక్కి చెబుతుంది. వినూత్న సాంకేతికత, సౌలభ్యం మరియు శైలిని సజావుగా మిళితం చేస్తూ వ్యాపారం, విశ్రాంతి లేదా రెండింటి సమ్మేళనం కోసం అతిథులను స్వాగతించడానికి మేము ఎదురుచూస్తున్నాము, మేము మా సిగ్నేచర్ హాస్పిటాలిటీని కొత్త గమ్యస్థానాలకు తీసుకురావడం కొనసాగిస్తున్నాము" అని మారియట్ ఇంటర్నేషనల్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ రంజు అలెక్స్ అన్నారు.

## సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ బెస్పోక్ ఏఐ ఈవెంట్




గురుగ్రామ్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, కొరియాలోని సియోల్లో జరిగిన వెల్‌కమ్ టు బెస్పోక్ ఏఐ గ్లోబల్ లాంచ్ ఈవెంట్‌లో రిఫ్రెష్ చేయబడిన "ఏఐ హోమ్" విజన్ మరియు ఇన్నోవేటివ్ అప్లయన్స్ లైనప్‌ను ఆవిష్కరించింది. మరింత సురక్షితమైన మరియు సహజమైన వినియోగదారు అనుభవాన్ని అందించడంపై దృష్టి సారించి, కంపెనీ ఏఐ హోమ్ అనుభవాన్ని పరిచయం చేసింది, అధునాతన AI ఫీచర్లు మరియు విస్తృత శ్రేణి స్క్రీన్-ఎనేబుల్డ్ ఉపకరణాలను ప్రదర్శిస్తుంది. "మా బెస్పోక్ ఏఐ ఉపకరణాల ద్వారా, శాంసంగ్ రోజువారీ సౌలభ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా శక్తి పొదుపు మరియు సంరక్షణను కూడా ప్రారంభించే ఏఐ హోమ్‌కి జీవం పోసింది" అని జియోంగ్ సెంగ్ మూన్ చెప్పారు. "మేము అధునాతన ఏఐ హోమ్ను మరిన్ని గృహాలకు విస్తరించడం కొనసాగిస్తాము, స్మార్ట్ స్క్రీన్లు, బిక్స్‌బై మరియు నాక్స్ భద్రతను పెంచుతాము." అని వివరించారు.

## తొలి త్రైమాసికంలో ఆడి అమ్మకాల భారీ లక్ష్యం




ముంబై : జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి 2025 మొదటి త్రైమాసికంలో 1,223 యూనిట్ల రిటైల్తో సానుకూల పనితీరును ప్రతిబింబిస్తూ తన విక్రయ గణాంకాలను ప్రకటించింది. ఇది 2024 తొలి త్రైఊమాసికంతో పోలిస్తే 17% వృద్ధిని సూచిస్తుంది, ఇది లగ్జరీ కార్ మార్కెట్లో బ్రాండ్ యొక్క పెరుగుతున్న డిమాండ్ సూచీగా భావించొచ్చు. ఆడి ఇండియా హెడ్ మిస్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, "మొదటి త్రైమాసిక ఫలితాలతో 2025ని సానుకూలంగా ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. గత సంవత్సరంతో పోల్చితే ఈ వృద్ధి ఆడి బ్రాండ్ పై మా కస్టమర్‌లు కలిగి ఉన్న విశ్వాసాన్ని మరియు మా ఉత్పత్తి పోర్ట్ ఫోలియో యొక్క బలాన్ని నొక్కి చెబుతుంది. భారతదేశంలో చలనశీలత అసాధారణమైన ఉత్పత్తులు మరియు అనుభవాలను అందించడంలో స్థిరంగా ఉంటుంది, ఎందుకంటే మేము రాబోయే సంవత్సరంలో సానుకూల పనితీరు కోసం ప్రయత్నిస్తామన్నారు.

## ఎన్ఎస్ఈలో థండర్ బర్డ్ స్కూల్ ఆఫ్ గ్లోబల్ మేనేజ్‌మెంట్



ఎన్ఎస్ఈ అకాడమీ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, అరిజోనా స్టేట్ యూనివర్శిటీలోని థండర్ బర్డ్ స్కూల్ ఆఫ్ గ్లోబల్ మేనేజ్‌మెంట్ (థండర్ బర్డ్)తో టెక్నాలజీ, ఫైనాన్స్ మరియు వ్యాపార విద్యపై దృష్టి సారించిన జాయింట్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ లను అందించడానికి ఒక ఒప్పందంపై సంతకం చేసింది. ఈ సహకారం విస్తృతమైన మరియు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలతో నిపుణులు మరియు సీనియర్ నాయకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా థండర్ బర్డ్ డైరెక్టర్ జనరల్ మరియు డీన్ చర్ల గ్రిఫీ-బ్రౌన్ మాట్లాడుతూ, "ప్రపంచస్థాయి నాయకులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే మా భాగస్వామ్య లక్ష్యంలో ఎన్ఎస్ఈ అకాడమీతో థండర్ బర్డ్ భాగస్వామ్యం అసాధారణమైన ముందడుగు. అకాడమీ, మేము అత్యాధునిక కార్యక్రమాలను మాత్రమే అందించడం లేదు, కానీ మేము భారతదేశం అంతటా మరియు వెలుపల ఆవిష్కరణలు, స్థిరమైన వ్యాపార పద్ధతులు మరియు ఆర్థిక వృద్ధిని నడిపించే భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న నాయకులను రూపొందిస్తున్నామన్నారు.

# నష్టాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 322 పాయింట్లు, నిఫ్టీ 82 పాయింట్లు చొప్పున నష్టం




ముంబయి: ట్రంప్ టారిఫ్ భయాలతో ఇన్నాళ్లూ చిగురుటాకులా వణికిన సూచీలు.. అధికారిక ప్రకటన తర్వాత మోస్తరు నష్టాలతో బయటపడ్డాయి. చైనా, జపాన్ మార్కెట్‌లు భారీ నష్టాల్లో ముగియగా.. దేశీయ సూచీలపై ఆ స్థాయిలో ప్రభావం పడలేదు. ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు ఒత్తిడి కనిపించింది. ప్రతీకార సుంకాల నుంచి ఫార్మా ఉత్పత్తులను మినహాయించడంతో ఆ రంగం స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ 300 పాయింట్ల మేర క్షీణించగా.. నిఫ్టీ 23,250 పాయింట్ల ఎగువన ముగిసింది.

ట్రంప్ సుంకాల ప్రకటన అనంతరం అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఈ ఉదయం సూచీలు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 75,811.86 పాయింట్ల వద్ద (క్రితం ముగిపు 76,617.44) ప్రారంభమైంది. ఆరంభంలోనే 75,807.55 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆతర్వాత మోస్తరు నష్టాల్లోనే చలించింది. చివరికి 322 పాయింట్ల నష్టంతో 76,295.36 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 82.25 పాయింట్ల నష్టంతో 23,250.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 22 పైసలు బలపడి 85.30గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, సన్ ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.69 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3135 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇన్నోవిన్ డే




ముంబై : మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎంఐఎఫ్) గుర్తించిన సాంకేతిక ఆవిష్కర్తలు మన దేశంలో అత్యంత క్లిష్టమైన సవాళ్లను. వాతావరణ సమస్యలను ఎదుర్కోవడం, వ్యవసాయంలో మార్పులు తీసుకురావడం, నీటి కొరతను పరిష్కరించడం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాలను ఫర్నిచర్‌గా మార్చడం, పారిశ్రామిక ఉద్గారాలను విలువైన రసాయనాలుగా మార్చడం, అరుదైన భూ అయస్కాంత రహిత మోటారు వ్యవస్థలను అభివృద్ధి చేయడం, గాలి నుంచి తేమను వెలికి తీయడం వంటివాటిని వారు చేస్తున్నారు. ఈ ఆవిష్కరణలు హరిత ఆర్థిక వ్యవస్థను రూపుదిద్దుతున్నాయి. కానీ వీటిని పెంచేందుకు సంస్థాగత కస్టమర్లతోపాటు, పెట్టుబడిదారులు, గ్రాంట్ ప్రదాతలతో కీలక అనుసంధానాలు అవసరం.

దీనిని పరిష్కరించడానికి, మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ 2025 విజేతలను, స్కేల్-అప్ ప్రోగ్రామ్ నుంచి ఆవిష్కర్తలను నిధులు, మార్కెట్ అందుబాటు, పైలట్ అవకాశాలు, నిపుణుల మార్గదర్శకత్వంతో అనుసంధానించడానికి రూపొందించిన, అధిక ప్రభావం చూపగల కార్యక్రమమైన ఇన్నోవిన్ డేను ప్రారంభించింది.

క్లీన్ టెక్, అగ్రిటెక్, సర్క్యులర్ ఎకానమీ సహా సిద్ధంగా, అత్యధిక సామర్థ్యం ఉన్న 24 మంది ఆవిష్కర్తలు ప్రారంభ ఇన్నోవిన్ డేలో పాల్గొన్నారు. ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ 2025 సామాజిక, వ్యాపార విభాగాల నుంచి విజేతలు- అస్సిస్ టెక్ ఫౌండేషన్, చారా టెక్నాలజీస్, ఇంద్రా వాటర్, పరి, రాకెట్ లెర్నింగ్, ఇంకా... ఎంఐఎఫ్ వారి స్కేల్ అప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ నుంచి బ్రిసిల్, కాలిచ్, గ్రీన్ పాడ్ ల్యాబ్స్, ఇషిత్వా రోబోటిక్ సిస్టమ్స్, ప్యాడ్ కేర్, రిక్రాన్ ప్యానెల్స్, ఉరవు, అర్బన్ కిసాన్ వంటి ఆవిష్కర్తలు ఉన్నారు.

మారికో ఇన్నోవేషన్‌ఫౌండేషన్ అధిపతి సురంజనా ఘోష్ మాట్లాడుతూ, "మా ఆవిష్కర్తలకు అవసరమైన మూలధనం, వినియోగదారులు, అన్ని సరైన వనరులను తీసుకురావడానికే మేము ఈ రోజు ఇన్నోవిన్ డేను ప్రారంభించాం. ఈ ఆవిష్కర్తలకు భారీగా పరిష్కారాలు ఉన్నాయని మేము గుర్తించాము. వీటిని మరింతగా పెంచడానికి విస్తృత వ్యవస్థ మద్దతు అవసరం" అని తెలిపారు.

## ట్రావెల్ పాస్ సబ్ స్క్రిప్షన్‌ను ప్రారంభించిన పేటిఎం




భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ పేటిఎం ట్రావెల్ పాస్‌ను పరిచయం చేసింది, ఇది తరచుగా ప్రయాణించే వారికి మరియు వ్యాపార ప్రయాణీకులకు గణనీయమైన పొదుపు మరియు సౌకర్యాన్ని అందించడానికి రూపొందించబడిన సబ్ స్క్రిప్షన్-ఆధారిత ఆఫర్. 1,299 ధరతో, పాస్ లో ఉచిత రద్దులు, ప్రయాణ బీమా మరియు గరిష్టంగా 15,200 విలువైన సీటు తగ్గింపులు ఉన్నాయి, దీని వలన ప్రయాణికులకు ఇది తక్కువ ఖర్చుతో కూడుకున్న ఎంపికగా ఉండనుంది. ట్రావెల్ పాస్ నాలుగు సార్లు వర్తించే కాంప్లిమెంటరీ ప్రయోజనాలను అందిస్తుంది, ఇది తరచుగా ప్రయాణించే వారికి అనువైనది. ఇది ఉచిత దేశీయ విమాన రద్దులను కలిగి ఉంటుంది, ప్రయాణ ప్రణాళికలు మారితే డబ్బు నష్టపోకుండా చూసుకోవడంతోపాటు, సామాను కోల్పోవడం, విమాన జాప్యాలు మరియు ఇతర ఊహించని అవాంతరాల నుండి రక్షణ కల్పించడానికి ప్రయాణ బీమా కవరేజీతో పాటు మొత్తం ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది.

పేటిఎం ట్రావెల్ సిఈఓ వికాష్ జలన్, మాట్లాడుతూ, "ఖర్చు పొదుపు, సౌలభ్యం మరియు అదనపు ప్రయాణ భద్రతను అందించడం ద్వారా తరచుగా ప్రయాణించే మరియు వ్యాపార ప్రయాణీకుల యొక్క పెరుగుతున్న విభాగాన్ని పట్టుకోవడం మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

పేటిఎం ట్రావెల్ పాస్‌తో, దేశీయ ప్రయాణికులు సీటు తగ్గింపులు, ఉచిత రద్దులు మరియు ప్రయాణ బీమా నుండి ప్రయోజనం పొందవచ్చు. అన్నారు.

## హైదరాబాద్‌లో కాథే పసిఫిక్ పునఃప్రారంభం




దేశ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి నాన్-స్టాప్ ప్యాసింజర్ సర్వీస్‌ను పునఃప్రారంభించడంతో కాథే పసిఫిక్ భారతదేశంలో తన నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసుకుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సర్వీస్ వారానికి మూడు సార్లు సోమ, గురు, ఆదివారాల్లో పనిచేస్తోంది, ఇది వినియోగదారులకు హాంకాంగ్ మరియు వెలుపల అతుకులు లేని ప్రయాణ కనెక్షన్ లను అందిస్తుంది.

ఈ పునఃప్రారంభంతో,కాథే పసిఫిక్ ఇప్పుడు ఐదు భారతీయ నగరాల్లో పని చేస్తోంది - ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్ - భారతదేశాన్ని దాని హోమ్ హబ్, హాంకాంగ్ కు కనెక్ట్ చేసే కీలకమైన క్యారియర్గా దాని పాత్రను పటిష్టం చేస్తోంది. రీజినల్ జనరల్ మేనేజర్ సౌత్ ఆసియా, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా, రాకేష్ రైకర్ మాట్లాడుతూ అన్నారు: "హైదరాబాద్‌కు విమానాలను తిరిగి ప్రారంభించడం మా భారతదేశ విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన దశ. ఈ పునఃప్రారంభంతో, భారతీయ ప్రయాణికులకు మరింత ఎంపిక, గొప్ప కనెక్టివిటీ మరియు ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.

హైదరాబాద్ నుండి విమానాల పునఃప్రారంభం కాథే పసిఫిక్ గ్లోబల్ నెట్‌వర్క్‌కు భారత ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఎయిర్ లైన్స్ ఎయిర్ బస్ ఏ330-300 ఎయిర్క్రాఫ్ట్ ద్వారా డైరెక్ట్ సర్వీస్ నిర్వహించబడుతోంది, ఇందులో బిజినెస్ మరియు ఎకానమీ క్యాబిన్ లు ఉన్నాయి. కాథే పసిఫిక్ ఇప్పుడు భారతదేశంలోని ఐదు గమ్యస్థానాల నుండి వారానికి మొత్తం 39 రిటర్న్ ప్యాసింజర్ విమానాలను నడుపుతోంది. ఇది వారానికి 43 రిటర్న్ విమానాలకు పెరుగుతుంది సెప్టెంబర్ 1, 2025, హైదరాబాద్ నుండి వారానికి ఐదు విమానాలు, ఢిల్లీ నుండి రెండుసార్లు రోజువారీ విమానాలు, ముంబై నుండి వారానికి పది విమానాలు మరియు బెంగళూరు మరియు చెన్నై నుండి రోజువారీ విమానాలు తిరుగుతాయి, సాంకేతికత మరియు వాణిజ్యానికి అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా ఉన్న హైదరాబాద్, అవుట్బౌండ్ ప్రయాణ డిమాండ్లో పెరుగుదలను చూసింది. హైదరాబాద్ యొక్క వ్యూహాత్మక ప్రదేశం, దాని బలమైన అవస్థాపన మరియు ఆర్థిక వృద్ధితో పాటు, దానిని ఆకర్షణీయమైన సుదూర ప్రయాణ గమ్యస్థానంగా నిలిపింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం యొక్క ఇటీవలి విస్తరణ GMR హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ ద్వారా అభివృద్ధి చేయబడి, నగరం యొక్క పెరుగుతున్న అంతర్జాతీయ కనెక్టివిటీతో పాటు, సుదూర విమానాలను ఆకర్షించే సామర్థ్యాన్ని పెంచింది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రస్తుతం 72 దేశీయ మరియు 23 అంతర్జాతీయ ప్రయాణ గమ్యస్థానాలకు అనుసంధానించబడి ఉంది.

## సిక్కోలులో కోకా-కోలా బెవరేజెస్ సోలార్ స్ట్రీట్ లైట్లు



శ్రీకాకుళం : భారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందుస్థాన్ కోకా-కోలా బేవరేజెస్ (హెచ్సిసిబి), ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళంలో తన సమగ్ర సిఎస్ ఆర్ ప్రోగ్రామ్: ప్రాజెక్ట్ పైన్ కింద కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమాలకు తన నిబద్ధతను బలోపేతం చేసింది. ఈ ప్రయత్నాలలో నీటి వడపోత యూనిట్ల ఏర్పాటు, సోలార్ స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయడం, వాటర్ యాక్సెస్, శానిటేషన్ & హైజీన్ (వాష్) ప్రోగ్రామ్‌లు మరియు యువతకు విక్రయాలు మరియు మార్కెటింగ్ శిక్షణ అమలు చేయడం వంటివి ఉన్నాయి. ఈ కార్యక్రమాలను శ్రీమతి ప్రారంభించారు. గౌతు శ్రీష, గౌరవ ఎమ్మెల్యే, పలాస అసెంబ్లీ నియోజకవర్గం, శ్రీకాకుళంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో స్థానిక అధికారులు, సంఘం సభ్యులు మరియు లబ్దిదారుల సమక్షంలో శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే గొండు శంకర్‌రావు ఆరంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే గొండు శంకర్ రావు మాట్లాడుతూ, "కుందువానిపేట గ్రామంలో సౌరశక్తితో నడిచే వీధిలైట్ల ఏర్పాటు మన సమాజాల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఇలాంటి నమ్మకమైన మరియు స్థిరమైన మౌలిక సదుపాయాలు భద్రతను పెంచుతాయి మరియు స్థానిక జీవనోపాధికి మద్దతు ఇస్తాయి. అని అన్నారు.

## అలెర్జీలను ఎదుర్కోవడానికి పరిష్కారం పుప్పొడి



దేశంలో అలెర్జీలు పెరుగుతుండగా, 22% మంది కౌమారదశలో ఉన్నవారు గవదజ్వరంతో బాధపడుతున్నారు అలాగే,34 మిలియన్లకు పైగా ఆస్తమాతో పోరాడుతున్నారు. వాతావరణంలో మార్పు, పుప్పొడి స్థాయి పెరగడం, అలెర్జీ సీజన్లను కొనసాగడం ద్వారా సమస్యను మరింత తీవ్రం చేస్తుంది. పుప్పొడి, అలర్జీని ప్రేరేపించే ఒక ప్రధాన అంశం కాగా, ప్రపంచవ్యాప్తంగా 12-40% మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో పుప్పొడి సీజన్లు సున్నితత్వం కలిగిన వ్యక్తులలో తీవ్రమైన పరిణామాన్ని చూపిస్తుంది. పుప్పొడి వాతావరణంలో మరింత బహిర్గతం అవుతున్న నేపథ్యంలో, ఎక్కువ అవగాహన, సకాలంలో రోగ నిర్ధారణ మరియు ప్రభావవంతమైన నిర్వహణ అవసరం కూడా పెరుగుతుంది. దీనికి సంబంధించి డైసన్ ఇంజనీర్ ఒమర్ అలీ కీలకమైన అంశాలను వివరిస్తూ, "నిరంతర తుమ్ములు, ముక్కు కారటం, కళ్ల నుంచి నీరు కారడం, గొంతు దురద వంటి సమస్య ఏడాదిలోని కొన్ని సీజన్లతో ముడిపడి ఉంటే, మీకు పుప్పొడి అలెర్జీ లేదా సున్నితత్వం ఉందని అర్థం చేసుకోవచ్చు. పుప్పొడి సీజన్ వసంత కాలంలో మాత్రమే ఉంటుందనేది ఒక సాధారణ అపోహ. అయితే, మీరు ఉంటున్న ప్రాంతం,వాతావరణానికి అనుగుణంగా, వివిధ మొక్కలు వేర్వేరు సీజన్లలో, వివిధ వ్యవధులలో వృద్ధి చెందుతాయి మరియు పరాగ సంపర్కం చేస్తాయి. కనుక, పుప్పొడి ఇప్పటికీ ఏడాది పొడవునా ఉంటుంది" అని వివరించారు.


### నీలగిరి గిరిజన విద్యార్థులకు కోరమాండల్ మౌలిక వసతులు




ఊటీ (తమిళనాడు) : భారతదేశంలోని అగ్రి-సొల్యూషన్స్ ప్రొవైడర్ లలో ఒకటైన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, రౌండ్ టేబుల్ ఇండియా సహకారంతో, తమిళనాడులోని నీలగిరి జిల్లా ఊటీలోని ఏకలవ్య గిరిజన పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని విజయవంతంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం 200 మంది గిరిజన విద్యార్థులకు మెరుగైన అభ్యాస పరిస్థితులు, అవసరమైన సౌకర్యాలు మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందించడం, తక్షణ మరియు దీర్ఘకాలిక అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాల పరిమిత మౌలిక సదుపాయాలతో నిర్వహించబడుతోంది, సరైన తరగతి గదులు, వసతి గృహాలు మరియు వినోద ప్రదేశాలు లేవు. ఈ అంతరాన్ని తగ్గించడానికి, కోరమాండల్ ఇంటర్నేషనల్ విద్యార్థుల రోజువారీ జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి పరుపులు, దుప్పట్లు, యూనిఫాంలు మరియు వాషింగ్ మెషీన్లు వంటి అవసరమైన వనరులను అందించింది. అదనంగా, కంపెనీ సోలార్ స్ట్రీట్ లైట్లు మరియు వాటర్ ప్యూరిఫైయర్ లను అందించింది, విద్యార్థులకు సురక్షితమైన మరియు మరింత స్థిరమైన వాతావరణాన్ని అందిస్తుంది.

ప్రారంభోత్సవం నీలగిరిలోని M. పాలడ గ్రామంలో జరిగింది మరియు ఊటీ జిల్లా కలెక్టర్ శ్రీమతి లక్ష్మీ భవ్య తన్నీరు, I.A.S.బీ హెడ్-CSR కోరమాండల్ ఇంటర్నేషనల్, జయగోపాల్ చతుర్‌బీ ఊటీ రౌండ్ టేబుల్ గౌరవ సభ్యుడు, Mr. అశ్విన్ శివరాజ్‌బీ మరియు ప్రభుత్వ గిరిజన సంక్షేమ సంఘం నుండి ఇతర సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సభ్యులు మరియు రౌండ్ టేబుల్ ఇండియా నుండి ప్రముఖులు పాల్గొన్నారు.

## వింధ్యాచల్ ఆలయంలో ఏఐ సేవలు




భారతదేశంలోని అత్యంత ప్రముఖమైన వింధ్యాచల్ టెంపుల్ ఆఫ్ మా దుర్గా, వింధ్యాచల్ టెంపుల్, వింధ్యాచల్ టెంపుల్లో నిఘాను పటిష్టం చేయడానికి, అధునాతన AI-పవర్డ్ వీడియో అనలిటిక్స్ సొల్యూషన్ అయిన అత్యాధునిక జార్ విస్ ప్లాట్‌ఫారమ్‌ను అమలు చేయడాని స్టాగ్ టెక్నాలజీస్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ ప్రాజెక్ట్‌పై స్టాక్ టెక్నాలజీస్ సహ వ్యవస్థాపకుడు & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అతుల్ రాయ్ మాట్లాడుతూ, "భక్తుల భద్రత మరియు భద్రతను పెంపొందించడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మరియు వింధ్యాచల్ ఆలయంతో కలిసి పనిచేయడం మాకు ఒక విశేషం. ఈ భాగస్వామ్యం మా ప్రతి ఒక్కరి శ్రేయస్సు కోసం మా ఉమ్మడి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. నిజ-సమయ విశ్లేషణ, స్మార్ట్ రికగ్నిషన్ మరియు ప్రవర్తనా ట్రాకింగ్, నవరాత్రి సమయంలో మా దుర్గామాత యొక్క భక్తులకు అత్యంత ముఖ్యమైన బహుమతిగా భావిస్తుంది, యుపి ప్రభుత్వం ద్వారా ఈ సాంకేతికత మరింత సురక్షితమైన మరియు ప్రశాంతమైన అనుభవాన్ని సృష్టించడానికి అమూల్యమైనదని మేము నమ్ముతున్నామన్నారు.

## బిఎస్ఈలో డిఆర్‌హెచ్‌పి ఫైల్ చేసిన బీడీ స్టీల్స్



లూథియానా ప్రధాన కార్యాలయం కలిగిన "బేడీ" స్టీల్ ఐపిఓ ఆదాయంలో 33.31 కోట్లను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి ఉపయోగించాలని భావిస్తోంది తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ను దాఖలు చేస్తున్నట్లు ప్రకటించింది. సంస్థ యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్లో 18,24,000 ఈక్విటీ షేర్లు, ఒక్కొక్కటి రూ.10 ముఖ విలువ కలిగిన తాజా జారీని కలిగి ఉంది. కడ్డీల తయారీకి ప్రధాన ముడిసరుకుగా కంపెనీ మెటల్ స్క్రాప్ డీలర్ల నుండి స్టీల్ స్క్రాప్‌ను కొనుగోలు చేస్తుంది. స్టీల్ స్క్రాప్ ప్రధానంగా రాగి, నికెల్, క్రోమియం, మెగ్నీషియం, వెనాడియం మొదలైన ఇతర లోహాల జాడలను కలిగి ఉంటుంది. ఇది స్క్రాప్‌లోని లోహాల కూర్పును లెక్కించే రెండు స్పెక్ట్రోమీటర్ పరికరాలను కలిగి ఉంటుంది. బీడీ స్టీల్స్ దాని ప్రమోటర్ మహేష్ గుప్తా నేతృత్వంలోని నాణ్యత హామీ విభాగంలో ఒక బృందాన్ని అంకితం చేసింది, ఇది తయారీ ప్రక్రియను నిరంతరం అంచనా వేస్తుంది. ఈ కంపెనీకి అనుభవజ్ఞులైన ప్రమోటర్లు మహేష్ గుప్తా, ప్రయాంక్ గుప్తా, శ్రీమతి సరితా గుప్తా మరియు శ్రీమతి ఖుష్బూ గుప్తా నాయకత్వం వహిస్తున్నారు. మహేష్ గుప్తా కొత్త గ్రేడ్ లను అభివృద్ధి చేయడంలో మరియు నిరంతర పరిశోధన మరియు అభివృద్ధి ప్రయత్నాల ద్వారా గ్రేడ్‌ల కార్యాచరణను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుండగా మరియు తయారీ ప్రక్రియను ముందుగానే చూస్తారు, మిస్టర్ ప్రయాంక్ గుప్తా విక్రయాలు మరియు కొనుగోలును చూస్తారు మరియు సరఫరా గొలుసును నిర్వహిస్తారు.

## తన స్థానాన్ని నిలబెట్టుకున్న ఇండియా ఇంక్

ముంబై : అప్ గ్రేడ్స్ మరియు డౌన్ గ్రేడ్స్ నిష్పత్తిని కొలిచే కేర్ ఎడ్జ్ రేటింగ్స్ క్రెడిట్ నిష్పత్తి, 25 ఆర్థ ఏడాదిలో 2.35 రెట్లు బలపడింది, ఇది 1.62 రెట్లు పెరిగింది. ఈ కాలంలో, 386 అప్ గ్రేడ్‌లు మరియు 164 డౌన్ గ్రేడ్‌లు జరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులపై కేర్ ఎడ్జ్ రేటింగ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ రేటింగ్ ఆఫీసర్ సచిన్ గుప్తా తన అభిప్రాయాలను పంచుకుంటూ, "ప్రపంచవ్యాప్తంగా ప్రతికూలతలు ఉన్నప్పటికీ, కేర్ ఎడ్జ్ రేటింగ్స్ పోర్ట్ ఫోలియోకు క్రెడిట్ నిష్పత్తి FY25 రెండో భాగంలో బలపడింది - ఇది ఇండియా ఇంక్ యొక్క స్థితిస్థాపకతకు నిదర్శనం. అయితే, ముందుకు సాగే ప్రయాణం సజావుగా లేదు. అమెరికా సుంకాల విధింపు ఎగుమతి ఆధారిత రంగాలకు, ముఖ్యంగా విచక్షణా వ్యయంపై ఆధారపడిన వాటికి వాటి జోరును దెబ్బతీస్తుంది. అదే సమయంలో ఇతర ప్రభావిత ఆర్థిక వ్యవస్థల నుండి తీవ్రమైన ధరల పోటీని కూడా రేకెత్తిస్తుంది.

ఈ అనిశ్చితి స్పష్టమైన సంకేతాలు వెలువడే వరకు ప్రైవేట్ రంగ మూలధన వ్యయాన్ని పక్కన పెట్టవచ్చు. అయితే, అన్నీ నిరాశాజనకంగా లేవు - వాణిజ్య ఒప్పందాలు, రూపాయి విలువ తగ్గుదల ఎగుమతిదారులకు చాలా అవసరమైన ఉపశమనాన్ని అందించగలవు. అదే సమయంలో, కార్పొరేట్ ఇండియా బలమైన, డెలివరేజ్డ్ బ్యాలెన్స్ షీట్లు బాహ్య అస్థిరతకు వ్యతిరేకంగా దృఢమైన కవచంగా పనిచేస్తాయి" అని అన్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
4 ఏప్రిల్ 2025


# వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడి: సోనియాగాంధీ



వక్ఫ్ (సవరణ) బిల్లు- 2025పై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో సమాజంలో శాశ్వత విభజనను తీసుకురావడానికి భాజపా ప్రయత్నిస్తుందని విమర్శించారు. గురువారం సంవిధాన్ సదన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్టీ ఎంపీలను ఉద్దేశిస్తూ ఆమె మాట్లాడారు.

'వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడి చేయడమే. దిగువ సభలో ఈ బిల్లును తొక్కేశారు. మోదీ ప్రభుత్వం విద్య, పౌర హక్కులు, స్వేచ్ఛ, సమాఖ్య నిర్మాణం, ఎన్నికల నిర్వహణ ఏదైనా దేశాన్ని అగాధంలోకి లాగుతోంది. రాజ్యాంగం అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. దాన్ని కూడా కూల్చేయాలనేదే వారి ఉద్దేశమని మాకు తెలుసు. మోదీ ప్రభుత్వ వైఫల్యాలను, వారి ఉద్దేశాలను బహిర్గతం చేయాలి. ఏది సరైనది, ఏది న్యాయబద్ధమైనది అనేది ప్రజలకు తెలియజేసేందుకు అందరం కలిసి మన పోరాటాన్ని కొనసాగించాలి' అని సోనియా పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికే ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును తీసుకొస్తున్నారని ఆరోపించారు. దీన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు.

ఇక, పార్లమెంటులో ప్రతిపక్షాలను మాట్లాడేందుకు సమయం ఇవ్వడం లేదని సోనియా ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు తమ సమస్యలను లేవనెత్తనివ్వకుండా సభలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. భాజపా సభ్యులు కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలని టార్గెట్ చేశాయన్నారు. వారి వైఫల్యాలను ఎత్తిచూపే విషయంలో పార్టీ ఎంపీలు అంతే దూకుడుగా వ్యవహరించాలని ఈసందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా పార్టీ ఎంపీలందరూ హాజరయ్యారు. వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన సంగతి తెలిసిందే. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి.

# థాయ్‌లాండ్‌లో మోడీకి ఘన స్వాగతం

- 'వందేమాతరం' మరియు 'జై హింద్' అని నినాదాలు
- ముయాంగ్ ఎయిర్ పోర్టులో సిక్కు సంఘం సభ్యుల భాంగ్రా ప్రదర్శనలు
- దేశ ప్రధాని పేటోంగ్ టార్న్ షినవత్రాతో భేటీ - పలు అంశాలపై కీలక చర్చ
- థాయ్ రామాయణం, రామకియన్ ప్రదర్శనలు తిలకించిన ప్రధాని మోడీ
- రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమవటం పట్ల హర్షం
- ప్రధానికి గీతను బహుమతిగా అందించిన థాయ్ ఇస్కాన్ సంఘం



న్యూఢిల్లీ: ఆరో బిమ్స్ టెక్ సదస్సులో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం థాయ్‌లాండ్ చేరుకున్నారు. ఆయన రాగానే, ప్రధాని మోదీకి ఉప ప్రధాని & రవాణా శాఖ మంత్రి సూర్య జుంగ్రుంగ్రాంగ్కిట్ స్వాగతం పలికారు. థాయ్‌లాండ్ రాజధానిలోని డాన్ ముయాంగ్ విమానాశ్రయంలో సిక్కు సంఘం సభ్యులు భాంగ్రా ప్రదర్శించారు. భారతదేశం మరియు థాయ్ లాండ్ మధ్య భాగస్వామ్య సాంస్కృతిక మరియు నాగరికత సంబంధాలను అందంగా ప్రదర్శించే థాయ్ రామాయణం, రామకియన్ యొక్క ఆకర్షణీయమైన ప్రదర్శనను ప్రధాని మోదీ చూశారు. బ్యాంకాక్ లోని ఒక హెూటల్ లో ప్రధాని మోదీ రాక కోసం ఎదురుచూస్తున్న థాయ్లాండ్లోని భారతీయ ప్రవాస భారతీయులు 'వందేమాతరం' మరియు 'జై హింద్' అని నినాదాలు చేశారు.

**థాయ్లాండ్ పర్యటనలో ప్రధాని మోదీకి అద్భుతమైన స్వాగతం: వందేమాతరం కీర్తనలకు థాయ్ రామాయణ ప్రదర్శన**

థాయ్‌లాండ్ చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసంలోని గాథలు భాగమని మోదీ అన్నారు). దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్ స్టెక్) సదస్సు కోసం రెండు రోజుల పాటు గురువారం మోదీ థాయ్లాండ్ వెళ్లారు. ప్రధానుల భేటీ అనంతరం మోదీ మాట్లాడుతూ.. "భారత్- థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాళీ భాషల ప్రభావం నేటికీ ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది. నా పర్యటన సందర్భంగా 18వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని హర్షం వ్యక్తంచేశారు.

భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ విజన్‌లో థాయ్‌లాండ్‌ది కీలక పాత్ర అని మోదీ అన్నారు. తమ రెండు దేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని, విస్తరణవాదాన్ని కాదని చైనాను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతి చెందిన వారికి భారత్ తరపున సంతాపం తెలియజేశారు. ఈ సాయంత్రం ఆయన బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. బ్యాంకాక్ పర్యటనలో భాగంగా మోదీ పదవ 'రామ'గా కూడా ప్రసిద్ధుడైన థాయ్ రాజు మహా వజిరలాంగ్ కోమ్ ను కలుస్తారు. , "రాబోయే అధికారిక నిశ్చితార్థాలలో పాల్గొనడానికి మరియు భారతదేశం మరియు థాయ్లాండ్ మధ్య సహకార బంధాలను బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నాను" అని తన సమాజిక మాధ్యమం ఎక్స్లో వెల్లడించారు.

థాయ్ కమ్యూనిటీ వారు ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ మంత్రాలు పఠించగా, సిక్కు సంఘం ఆయనకు గోల్డెన్ టెంపుల్ యొక్క మెమెంటోను బహుమతిగా అందించింది. బ్యాంకాక్లోని ఒక హెూటల్లో ప్రధాని మోదీ రాక కోసం ఎదురుచూస్తున్న థాయ్‌లాండ్‌లోని భారతీయ ప్రవాస భారతీయులు చేశారు. ప్రధానికి కూడా ఇస్కాన్ సంఘం గీతను అందించింది.

థాయ్ లాండ్ పర్యటన ముగించుకుని, కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ శ్రీలంకలో తన మొదటి పర్యటనను ప్రారంభించనున్నారు.

గురువారం సాయంత్రం, థాయిలాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్ మరియు భూటాన్ దేశాలకు చెందిన BIMSTEC (బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్) నాయకులతో కలిసి సముద్ర సహకారంపై ఒప్పందంపై సంతకాన్ని పర్యవేక్షిస్తారు. బిమ్స్ టెక్ సదస్సులో నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ ముహమ్మద్ యూనస్, మయన్మార్ మిలటరీ జుంటా అధినేత మిన్ ఆంగ్ హ్లైంగ్ తదితరులతో మోదీ ముఖాముఖి జరగనుంది. నిష్క్రమణ ప్రకటనలో, గత దశాబ్దంలో బంగాళాఖాతం ప్రాంతంలో ప్రాంతీయ అభివృద్ధి, అనుసంధానం మరియు ఆర్థిక పురోగతిని ప్రోత్సహించడానికి BIMSTEC ఒక ముఖ్యమైన వేదికగా మోదీ అభివర్ణించారు.






## కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం: భారత్



న్యూఢిల్లీ: అమెరికా దేశాధ్యక్షుడిగా పాలన పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది.

అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానంలోని అభివృద్ధి కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతోపాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్త వాణిజ్య విధానం వల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది.

ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్ లైన్ సుంకం అమల్లోకి వస్తుందంది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది. భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని యూఎస్ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించారు.

అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిన కొరియాకు 25 శాతం సుంకం విధించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తన స్నహితుడని తెలిపారు. తమతో ఆయన సరిగ్గా వ్యవహరించడం లేదన్నారు. వాళ్లు మా నుంచి 52 శాతం సుంకం వసూల్ చేస్తున్నారన్నాని చెప్పిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ సుంకాలు...ఏం చేయనున్నారు?: రాహుల్ గాంధీ




ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతులపై సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై కేంద్ర ప్రభుత్వం స్పందన తెలియజేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గురువారం లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్నారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా భారత్-చైనా వివాదాన్ని ఆయన ప్రస్తావిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'చైనా భారత్‌కు చెందిన 4 వేల కి.మీ. పైగా భూభాగాన్ని ఆక్రమించింది. దీనిపై ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. అక్కడి రాయబారి ద్వారా ఈ విషయం బయటపడింది. దాన్ని తిరిగి తీసుకోవాలి' అని రాహుల్ పేర్కొన్నారు.

ఇక, రాహుల్ వ్యాఖ్యలకు భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ గట్టిగా బదులిచ్చారు. ఎవరి హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని అధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసన్నారు. డోక్లాపై ప్రతిష్ఠంభన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి సూప్ ఎవరు తాగారో తెలుసని రాహుల్‌పై విమర్శలు చేశారు. ఇలాంటి అంశంపై రాజకీయాలు చేయడం వల్ల ఏ ఫలితం ఉండదన్నారు. గతంలో జరిగిన తప్పిదాలకు వారే (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) సమాధానం చెప్పాలన్నారు.

అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే.. తాము సగం మేర మాత్రమే వసూలు చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ క్రమంలో భారత్ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే.. ట్రంప్ సుంకాల బాంబు వేశారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52% సుంకం విధిస్తున్నందున, తాము 27% సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

## స్టేజ్ పైనుంచి కింద పడ్డ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ




న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌కు ప్రమాదం తప్పింది. ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఫొటోలకు పోజులిచ్చేందుకు ఉత్సాహం చూపారు. ఇందులో భాగంగా నిర్వాహకులతో కలిసి ఫొటోలు దిగేందుకు స్టేజ్ చివరి నుంచి రావడంతో ఒక్కసారిగా అమాంతంగా కిందపడిపోయారు. వెంటనే వేదికపై ఉన్న వారంతా స్పందించి వెంటనే పైకి లేపారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గురువారం న్యూ సౌత్ వేల్స్‌లో జరిగిన ఒక ప్రచార కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ పాల్గొన్నారు. మే నెలలో జరగనున్న జాతీయ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రసంగం అనంతరం వేదికపై ఉన్నవారితో ఫొటోలు దిగేందుకు ఉల్లాసంగా కనిపించారు. ఫొటోలకు పోజులిచ్చేందుకు వెనక్కి వెళ్లగా సడన్‌గా కిందపడిపోయారు. వెంటనే సహచరులు పైకి లేపారు. అనంతరం నవ్వుతూ క్షేమంగా ఉన్నానంటూ చేతులు ఊపారు.

### తొలి ఇంటర్నెట్ ఉపగ్రహాల కోసం

## ప్రాజెక్ట్ 'కైపర్'ను సిద్ధం చేసిన అమెజాన్

- ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని అందించడమే ప్రధాన లక్ష్యం
- ఏప్రిల్ 10న మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రయోగం




అమెజాన్ తన ప్రాజెక్ట్ 'కైపర్' కింద 27 కొత్త ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. ఈ ప్రయోగం ఏప్రిల్ 10న యునైటెడ్ లాంచ్ అలయన్స్ అట్లాస్ విరాకెట్ ద్వారా జరగనుంది. ప్రాజెక్ట్ కైపర్ ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని అందించడమే ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా హై-స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం లేని ప్రాంతాలలో వీటిని అందుబాటులోకి తీసుకరావడమే.

ఈ ప్రయోగం ఫ్లోరిడాలోని కేప్ కెనావెరల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి జరగనుంది. ఈ ప్రయోగాన్ని భారత కాలమాన ప్రకారం ఏప్రిల్ 10న మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రయోగం చేసాయనున్నారు. ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశం కూడా ఉంటుంది. ప్రజలు అమెజాన్, యుఎల్‌ఏ అధికారిక వెబ్‌సైట్‌లు లేదా యూట్యూబ్ ఛానెల్ లను సందర్శించి, లైవ్ స్ట్రీమ్‌ను వీక్షించవచ్చు.

ఈ ప్రయోగం ప్రత్యేకమైనది ఎందుకంటే.. ఇది ఈ సంవత్సరంలోయుఎల్‌ఏ చేస్తున్న మొదటి ప్రధాన మిషన్ కాగా, దీనిలో అత్యంత బరువైన ప్రాజెక్ట్ కైపర్ పేలోడ్ ను పంపవలసి ఉంది. ఇక, అమెజాన్ తన ఉపగ్రహాలను పెద్ద ఎత్తున మోహరించడం ఇదే మొదటిసారి. గతంలో 2023 అక్టోబరులో అమెజాన్ 2 ఉపగ్రహాలను ప్రయోగించింది. ఇక ఈ ప్రాజెక్ట్ కైపర్ కింద ప్రయోగించబోయే ఉపగ్రహాలు భూమి తక్కువ కక్ష్యలో పనిచేస్తాయి. ఇవి ఇంటర్నెట్ సేవలను అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉండగా, ముఖ్యంగా ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయం లేని ప్రాంతాలకు బ్రాడ్బ్యాండ్ సేవలను అందించడమే వీరి ప్రయత్నం. ఈ ఉపగ్రహాలు మరింత వేగవంతమైన, అంతరాయం లేని ఇంటర్నెట్ను అందిస్తాయి.

ప్రాజెక్ట్ కైపర్ కింద అమెజాన్ మొత్తం 3,200 ఉపగ్రహాలను ప్రయోగించాలనుకుంటోంది. ఇది స్పేస్-x స్టార్లింక్ ప్రాజెక్ట్ తరహా విధానం ప్రకారం ఉంటుంది. రాబోయే కాలంలో, ఈ నెట్వర్కును మరింత విస్తరించడానికి అమెజాన్ మరిన్ని లాంచ్లను చేయనుంది.

## ఆస్తుల వెల్లడికి సుప్రీం జడ్జీలు ఓకే.. ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఏకగ్రీవ నిర్ణయం



ఢిల్లీ: న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేసేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు. ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఏప్రిల్ 1వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులంతా సమావేశమయ్యారు. అందులో తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేందుకు వారంతా సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నారు. అయితే ఇదంతా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియేనని సుప్రీంకోర్టు వెబ్‌సైట్ వెల్లడించింది.

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. సుప్రీంకోర్టు జడ్జీలు ప్రమాణస్వీకారం చేయగానే తమ ఆస్తుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి సమర్పించాలని ఉంటుంది. అయితే, వాటిని బహిర్గతం చేయాలన్న తప్పనిసరి నిబంధనేదీ లేదు. సుప్రీం వెబ్‌సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల డిక్లరేషన్ల కోసం ఇప్పటికే ఓ సెక్షన్ ఉంది. కానీ, గత కొన్నేళ్లుగా అందులో ఎలాంటి అప్‌డేట్స్ లేవు. తాజా నిర్ణయంతో త్వరలోనే సుప్రీం న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు బహిర్గతం కానున్నాయి.

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో భారీఎత్తున నోట్ల కట్టలు బయటపడినట్లు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీగా నోట్ల కట్టలు దర్శనమిచ్చాయి. ఇది వివాదాస్పదం కావడంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు, ఈ వ్యవహారంపై విచారణకు సుప్రీంకోర్టు కమిటీ ఏర్పాటుచేసింది.

## రాజ్యసభ ముందుకు వక్ఫ్ బిల్లు.. చర్చ చేపట్టిన ఎంపీలు



ఢిల్లీ: సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు.. ఇప్పుడు రాజ్యసభ ముందుకొచ్చింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఈ బిల్లును ఎగువ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లింసమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై పీఎంవో ఉన్నత స్థాయి సమావేశం

- సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి
- కొత్త సుంకాలు భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై గణనీయ ప్రభావం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సుంకాల ప్రకటనను అంచనా వేయడానికి ప్రధాన మంత్రి కార్యాలయం ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ప్రిన్సిపల్‌కార్యదర్శి అధ్యక్షతవహిస్తున్నారు. వాణిజ్య మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, డీఐఐటీ ఇంకా ఇతర విభాగాల సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని, సుంకాల ప్రభావాలను పిఎంఓకు వివరించారు. ఈ సమావేశం ద్వారా ప్రభుత్వం ట్రంప్ సుంకాలపై ఉన్నత స్థాయిలో అంచనాలను తీసుకోవాలని ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా.. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ట్రంప్ సుంకాలపై స్పందిస్తూ, ఈ నిర్ణయాన్ని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశం వాణిజ్య సంబంధిత సమస్యలను పరిష్కరిస్తే, అమెరికా ఈ సుంకాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు సంబంధించి వాణిజ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. ఈ నిర్ణయం షాక్ కలిగించదని, మిశ్రమ ఫలితంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే, అమెరికా సుంకాలను తగ్గించే దిశగా సరైన ప్రతిస్పందనలను పరిశీలిస్తు న్నామని ఆయన తెలిపారు. ఇకపోతే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు రకాల సుంకాలను విధించారు. మొదటి సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి రాబోతుంది. ఈ సుంకం అన్ని దేశాలతో పోల్చితే 10శాతం బేస్‌టారిఫ్‌గా అమలు చేయబడుతుంది. గతంలో ఈ సుంకం 2.5 శాతంగా ఉండేది. ఇక రెండో విషయానికి వస్తే., ప్రతి దేశంపై వేర్వేరు సుంకాలను విధించడం ప్రారంభించనుంది. అంటే ఒక దేశం అమెరికాపై 40 శాతం సుంకం విధిస్తే, అమెరికా ఆ దేశంపై 20 శాతం సుంకం విధించినట్లుగా సమాచారం. ఈ సుంకాలు ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి రాబోతున్నాయి. అమెరికా భారతదేశంపై 26 శాతం సుంకం విధించబోతున్నట్లు సమాచారం. ఈ కొత్త సుంకాల ప్రభావం భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై గణనీయమైన ప్రభావం చూపించవచ్చు. అమెరికా సుంకాలను పెంచడం భారతదేశానికి కూడా కొన్ని సవాళ్లను తీసుకురావచ్చు, కానీ ఈ సుంకాలను తగ్గించడానికి రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాల్సిన అవసరం ఉంది. భారతదేశం ఈ పరిణామాలను సమీక్షించి, అవసరమైన చర్యలను తీసుకుంటుందని భావిస్తున్నారు.

### విమానం అత్యవసర ల్యాండింగ్

## టర్కీలో చిక్కుకున్న 200 మంది భారతీయులు



లండన్ నుంచి ముంబయికి రావాల్సిన విమానం టర్కీలో అత్యవసరంగా ల్యాండ్ అయింది దాంతో అక్కడి మారుమూల విమానాశ్రయంలో బుధవారం రాత్రి నుంచి 200 మంది భారత ప్రయాణికులు చిక్కుకు పోయారు.

జాతీయ మీడియా కథనాల ప్రకారం... లండన్ నుంచి వర్జిన్ అట్లాంటిక్ విమానం ముంబయికి బయలుదేరింది. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా టర్కీలోని మారుమూల ప్రాంతంలోని దియార్‌బకిర్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది.

అయితే ల్యాండ్ అయ్యే సమయంలో సాంకేతిక సమస్య తలెత్తిందని ప్రయాణికులు చెప్పారు. దాంతో దాదాపు 20 గంటలుగా ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. వారిలో 200 మందికిపైగా భారతీయులున్నారని మీడియా కథనాలు తెలిపాయి. అయితే తిరిగి వారు ఎప్పుడు గమ్యస్థానం చేరతారనే దానిపై స్పష్టత లేదు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి విమానయాన సంస్థ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే ప్రస్తుతం ఎదురైన సమస్యను పరిష్కరించేందుకు కావాల్సిన సౌకర్యాలు ఆ విమానాశ్రయంలో లేవని ఓ ప్రయాణికుడు వెల్లడించారు. సాధ్యమైనంత త్వరగా రవాణా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. తమకు విమానాశ్రయంలో తగిన సౌకర్యాలు లేవని, అది మిలిటరీ బేస్ కావడంతో అక్కడి నుంచి బయటకు వెళ్లడానికి కూడా లేదని తెలిపారు.



# బీసీ రిజర్వేషన్ల కోసం కొనసాగుతున్న ఆమరణ దీక్ష

- కుల గణన కోసం ప్రాణ త్యాగానికి సిద్ధం: బీసీ నేత బత్తుల సిద్దేశ్వర్
- కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం చేసింది
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్
- బీజేపీ నాయకులకు బిసిలపై చిత్త శుద్ధి లేదు
- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశ వ్యాప్త కుల గణన చేయాలని, తెలంగాణ బీసీ బిల్ ను 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా డిల్లీలో జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ నేత బత్తుల సిద్దేశ్వర పటేల్ చేస్తున్న దీక్షకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు, ఈ సందర్భంగా నేతలు మాట్లడుతూ బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటం ఫలించాలని వెంటనే మోడీ ప్రభుత్వం స్పందించి కుల గణన చేయాలని, తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ ఆజాది సత్యాగ్రహ దీక్ష వేదిక వద్ద బిజెపి తెలంగాణ శాసన సభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ రావు లు ఎగతాళి చేశారని వారు వెంటనే క్షమాపణ చెప్పాలని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మీడియాకు తెలిపారు, ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం మూడు రోజులుగా దీక్ష చేస్తున్న స్పందించడం లేదని, తెలంగాణ భవన్లో దీక్షను కొనసాగిస్తున్నామని ప్రభుత్వం స్పందించే వరకు ఈ కార్యక్రమం విరమించబోమని స్పష్టం చేశారు, 12 గంటలోగా కేంద్రం స్పందించకుంటే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు, బీసీల ఓట్లతో ప్రధాని అయిన మోడీ బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది జేఏసీ నేతలు చాపర్తి కుమార్, పర్వతం సతీష్, కొంగర నరహరి, గంగాధర్, పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి. హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.
ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయం తో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు.
వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ అగ్ర నేతలతో మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , తెలంగాణ ప్రదాత, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్ సోనియా గాంధీ ని గురువారం రోజు ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి కొండా సురేఖ.
మంత్రి సురేఖను చూడగానే ఎలా ఉన్నారు అంటూ అడిగిన సోనియాగాంధీ. ఈ సందర్భంగా సోనియాగాంధీ తో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు, సమకాలీన అంశాలపై చర్చ చేసిన మంత్రి సురేఖ.



# వక్ఫ్ బోర్డుపై తెలంగాణ హైకోర్టు సీరియస్

- తీర్పులనే ఉల్లంఘిస్తారా అంటూ ప్రశ్న
- వక్ఫ్ బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు దాఖలు
- ఇబాదత్ఖానాను స్వాధీనం చేసుకోవాలని కోర్టును ఆశ్రయించిన పిటిషనర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుపై చర్చ జరుగుతున్న వేళ దాని తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వక్ఫ్ బోర్డు అమలు చేయకపోవడంపై సీరియస్ అయ్యారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయట్లేదని జస్టిస్ నగేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి ఖురాన్లోని అంశాలు చదివి వినిపించారు.
అలాగే పిటిషనర్లు సైతం ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారని వ్యాఖ్యానించారు. వక్ఫ్బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ముఖ్యంగా ఇబాదత్ఖానాను స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. గతేడాది మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఇబాదత్ ఖానా నిర్వహణకు కమిటీ వేయాలని సూచించింది. ఈ నిర్వహణ కమిటీలో ఈక్వల్ మెంబర్స్కు చోటు కల్పించాలని ఆదేశించింది.
అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును వక్ఫ్ బోర్డు పెడచెవిన పెట్టింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. దీనిపై పిటిషనర్ మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డు తీరుపై మండిపడింది.

# గచ్చిబౌలి భూములపై స్టే

- మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ
- విచారణ ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా
- 400 ఎకరాల పై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం
- కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కోరిన అడ్వొకేట్ జనరల్




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః హైదరాబాద్ నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై తదుపరి విచారణను తెలంగాణ హైకోర్టు ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. 400 ఎకరాల భూములపై ప్రభుత్వానికి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్సీయూ)కు మధ్య వివాదం నెలకొన్న విషయం విదితమే. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై బుధవారం వాదనలు విన్న హైకోర్టు, ఒక్కరోజు పనులను నిలిపివేయాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్లపై ఈరోజు మరోసారి విచారణ చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. అడ్వొకేట్ జనరల్ విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు కంచ గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని నిన్న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# మాకు ఎవరి కితాబు అవసరం లేదు

- 14వేల ఎకరాలు హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించాం
- లంగ్స్ స్పేస్ ఎందుకు పాడుచేస్తున్నవ్..?
- మా హయాంలో 7.7శాతం గ్రీన్ కవర్ పెరిగింది
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పర్యావరణం విషయంలో తమకు కొత్తగా ఎవరి కితాబు అవసరం లేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పష్టం చేశారు. హెచ్సీయూ వ్యవహారంలో కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. 14వేల ఎకరాలు హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించాం. మాకు కూడా ప్రతిఘటన ఎదురైంది. ఒప్పించి.. మెప్పించి.. కోర్టుకు కూడా సరైన వివరాలు సమర్పించి.. కేంద్ర అటవీశాఖ అనుమతులు తీసుకొని గ్రీన్ ఫార్మాసిటీ కోసం భూములు సేకరించాం. ఇవాళ దాంట్లో నువ్వు ఫోర్త్ సిటీయో.. 420 సిటీయో కడుతున్నవ్ అక్కడ. నేను అడుగుతున్న.. 14వేలు నీ చేతుల్లో ఉన్నప్పుడు.. వడ్డించిన విస్తరిలా నీ చేతుల్లో పెట్టినప్పుడు ఈ 400 ఎకరాలపై ఎందుకుపడ్డవ్. నువ్వు కట్టే ఐటీ పార్కు, ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ అందులోనే కట్టొచ్చు కదా? అని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ 14వేల ఎకరాలు పెట్టుకొని.. ప్రసుత సిటీను ఎందుకు ఖరాబ్ చేస్తున్నవ్. అక్కడ ఉన్నదే లంగ్స్ స్పేస్ ఇది ఒకటి. పశ్చిమ హైదరాబాద్లో ఒకే ఒక లంగ్స్ స్పేస్ని ఎందుకు పాడు చేస్తున్నావని ప్రజలు అడిగేది? పిల్లలు కొట్లాడేది? అక్కడనున్న జంతువులకు నోరు లేదు. నీ మంత్రులు, నీ ఎమ్మెల్యేలకు లేదా? కనీసం ఒక్కరు మాట్లాడుతున్నారా? ఒక్కరికీ బాధ అనిపించడం లేదా? నెమళ్లు అరుస్తుంటే.. పక్షులు మా గూడు చెడగొట్టదని ఏడుస్తుంటే.. దేశం మొత్తం వినపడుతుంది కానీ.. మీకు వినిపించడం లేదు. రేవంతడ్డికి చెప్పేది ఒక్కటే. యూనివర్సిటీ అని.. రియల్ ఎస్టేట్ కాదని పిల్లలు ఇస్తున్నరు. దానిపై ప్రెస్మీట్లు, ఇష్టం వచ్చిన తిట్లపై చెప్పేందుకు రాలేదు. సూటిగా, స్పష్టంగా ఒకే విషయం చెబుతున్నాం. మళ్లీ మమ్మల్ని ఎవరూ తప్పుపట్టొద్దని కోరుతున్నాం అన్నారు. మా పార్టీ పెద్ద కేసీఆర్ నిన్నా, మొన్న మా పార్టీ సమావేశాలు జిల్లాల వారీగా జరుగుతున్నయ్. నిన్న ముఖ్య నేతలను కేసీఆర్ పిలిచారు. పిల్లలు ఆందోళన చేస్తున్నరు.. ఏ స్టాండ్ తీసుకుంటే బాగుంటుందని కేసీఆర్ చర్చించారు. మేమంతా ఒక నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయాన్ని వెల్లడించేందుకు ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహిస్తున్నాం. మేం అనుకున్నది ఏంటంటే.. హైదరాబాద్లో ఈ రోజు కాదు.. మా ట్రాక్ రికార్డ్ చూస్తే.. కొత్తగా పర్యావరణ ప్రేమికులం కాలేదు. కొత్తగా ఏమీ మాట్లాడడం లేదు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన పనులవల్ల ప్రపంచంలో పారిస్, బొగొటా నగరాలను తలదన్ని గ్రీన్ సిటీ అవార్డును కూడా 2022 బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిపెట్టింది. హరిత విప్లవం సృష్టించింది తెలంగాణ అని చెప్పి ఆ నాడు జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రశంసించింది. మిషన్ కాకతీయ, హరితహారం కార్యక్రమాలతో అద్భుతాలు సృష్టించిందని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాశాయి అని గుర్తు చేశారు. 7.7శాతం గ్రీన్ కవర్ పెరిగిందని కేసీఆర్ ప్రభుత్వంలో అని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ఇచ్చిన నివేదిక ఎంసీఆర్హెచ్ఆర్డీ వెబ్సైట్లో ముఖ్యమంత్రి గారు చూసుకోవచ్చు. 270 కోట్ల మొక్కలు నాటి హరిత విప్లవాన్ని సృష్టించి ప్రభుత్వం మాది. ఒక పదేళ్లలో భారత్లో ఏ మెట్రోనగరంలో గ్రీన్ కవర్ పెరిగిందంటే.. టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ డేటా ముంబయి, ఢిల్లీ, చెన్నై, కోల్కతా, బెంగళూరులో చూస్తే హైదరాబాద్లో కేసీఆర్ ప్రభుత్వం అత్యధికంగా గ్రీన్ కవర్ పెంచిందని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. భారత్లోని 28 రాష్ట్రాల్లో ఎక్కడ గ్రీన్ కవర్ పెరిగిందంటే.. తెలంగాణలో పెరిగిందని పార్లమెంట్లో సమాధానం ఇచ్చింది. తెలంగాణలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి పల్లెలలో.. 19,472 పల్లెల ప్రకృతి వనాలు పెట్టింది కేసీఆర్. పల్లెల్లో పచ్చదనాన్ని పెంచింది మా ప్రభుత్వం. మండల స్థాయిలో 6298 ఎకరాల్లో 2011 బృహత్ ప్రకృతి వనాలు పెట్టిందని నాటి కేసీఆర్ ప్రభుత్వం. హైదరాబాద్ చుట్టూ 108 అర్బన్ లంగ్స్ స్పేసెస్ క్రియేట్ చేశాం. లక్షపైచీలుకు పంచాయతీరాజ్ రహదారులపై అవెన్యూ ప్లాంటేషన్ జరిగింది. ఆర్అండ్బీ మల్టిపుల్ అవెన్యూ ప్లాంటేషన్ జరిగింది. ప్రతి ఊరిలో నర్సరీ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. మున్సిపాలిటీలతో 15వేల నర్సరీలు ఉన్నయి. 290 మొక్కలు నాటిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. అది మా కమిట్మెంట్. కొత్తగా ఇవాళ పర్యావరణంపై మాకు కొత్తగా కితాబులు అవసరం లేదు అన్నారు

## సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన ఎంపీ రఘునందన్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడ్రోజుల్లోనే 100 ఎకరాల్లో చెట్లు నరికివేయడంపై సుప్రీంకోర్టు సైతం విస్మయం వ్యక్తం చేసినట్లు ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ తీరుకు నిదర్శనమని ఎంపీ మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్వాగతించారు. ఏప్రిల్ 16 వరకూ ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడ్రోజుల్లోనే 100 ఎకరాల్లో చెట్లు నరికివేయడంపై సుప్రీంకోర్టు సైతం విస్మయం వ్యక్తం చేసిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. 1973లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పెట్టినప్పుడు 2,374 ఎకరాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ ఆ భూములను లాక్కుంటుందని రఘునందన్ రావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందర్ రావు మాట్లాడుతూ..సుప్రీంకోర్టు తీర్పు విద్యార్థులు సాధించిన సమైక్య విజయం. విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలిపినప్పుడు పోలీసులు అమానవీయంగా ప్రవర్తించారు. యూనివర్సిటీలో పిల్లల జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లిన దృశ్యాలు రాహుల్ గాంధీకి ఎందుకు కనిపించలేదు. మా నానమ్మ ఇచ్చిన భూములను ఎందుకు లాక్కుంటున్నావని రాహుల్ గాంధీ అడిగారా?. రాహుల్ అడిగి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. కోర్టులో ఉన్న అంశంపై ఇంతకంటే ఎక్కువ మాట్లాడడం సరికాదు.

# దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్

- తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయి
- రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం
- గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది..
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు, మంచినీటి సరఫరా ఏర్పాటు.. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. రైతు బంధు వర్ష కాలంలో 8 వేల కోట్లు, యాసంగిలో 4 వేల కోట్లను ప్రజలకు ఎగ్గొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి.. కరోనా సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి కుటుంబ ఆదాయమే ముఖ్యం.. అయితే లూటీ లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటున్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు, రమజాన్ తోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు. గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. హెచ్సీయూ, ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురారుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

## కంచ గచ్చిబౌలి భూముల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- ఆ భూములపై స్టే విధించిన సుప్రీంకోర్టు
- ఎలాంటి పనులు చేపట్టొదంటూ ఆదేశం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (కంచ గచ్చిబౌలి) భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకూ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొదంటూ స్టే విధించింది. విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల్లో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం పేర్కొంది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, తదుపరి విచారణను ఈనెల 16కి వాయిదా వేస్తూ అప్పటివరకూ భూముల్లో ఎలాంటి పనులూ చేపట్టవద్దని ఆదేశించింది.

# ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ

## తుది తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ బెంచ్ ఎదుట స్పీకర్ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవన్నారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైందని.. ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని తెలిపారు. రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైందని.. ప్రస్తుత అంశానికి సరిపోదని సింఘ్వి పేర్కొన్నారు. అయితే, జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ రాణా కేసులో జోక్యం చేసుకొని అనర్హత విధించిందని ప్రస్తావించారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటని సింఘ్విని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతుందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలను మరోసారి ధర్మాసనం ఎదుట పాడి కౌశిక్రెడ్డి తరఫు న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచైనా రక్షణ ఉంటుందని భావించారని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. కనీసం సీఎం స్వీయ నియంత్రణ పాటించలేరా?.. గతంలో ఎలాంటి ఘనే జరిగిన తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా? అని అంటూ సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని సింఘ్వి తెలుపగా.. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమని పక్కన ధర్మాసనం పక్కనపెట్టింది. సీఎం మాటలు కోర్టు ధిక్కారం కిందకు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము సంయమనం పాటిస్తున్నామని.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్కు ఫిర్యాదు చేస్తే కోర్టు కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూశారని స్పీకర్ కార్యదర్శి తరవు న్యాయవాది పేర్కొనగా.. సింగిల్ జడ్జి సూచనలు పాటిస్తే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని.. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాతే నోటీసులు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచి.. కాంగ్రెస్లో చేరినవారిపై అనర్హతపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై బుధ, గురువారాల్లో విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. తుది తీర్పును రిజర్వ్ చేసింది.

## కేబినెట్‌లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

### టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. బుధవారం దేశరాజనిలో జరిగిన బీసీల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడాన్ని తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తుందని, అందుకు తమ పార్టీ తరవున అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి మాటలకు అనేక రకాల అర్థాలు ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చినవుడు ఇదే ముఖ్యమంత్రి బీసీల పట్ల ఎంత వివక్షతతో ఉన్నారణడానికి మంత్రి వర్గ ఏర్పాటులోనే తేట తెల్లమైందని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు మంత్రివర్గంలో వారికి ఇచ్చిన ప్రాధాన్యత కేవలం రేవు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి బీసీల ఓట్లు కోసమే అనేవిధంగా నిన్నటి బీసీల సదస్సులో ఆయన మాట్లాడిన విధానం చూస్తే అనిపించిందని పేర్కొన్నారు. మీ మంత్రి వర్గంలో కేవలం మీరూ బీసీలకు రెండే రెండు సీట్లను కేటాయించి నవిషయం ముఖ్యమంత్రి మరిచారా అని ప్రశ్నించారు. అలాగే రేవు మంత్రి వర్గ విస్తరణలో కనీసం వారి జనాభా ప్రాతిపదికన వారికి 4.నుండి 5.సీట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నేత, మాజీ సీఎం ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాలను దగ్గర చేశారని, అలాగే ప్రస్తుత ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ఇప్పటికైనా కుట్రలు, కుతంత్రాలను పక్కనబెట్టి మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి బీసీల మెప్పు పొందాలని దశరథ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి

- హైదరాబాద్ విశ్వవిద్యాలయం జీవవైవిద్యాన్ని కాపాడాలి
- పర్యావరణ పరిరక్షణ కార్యవర్గ సభ్యురాలు విమలక్క
- పర్యావరణ సంస్థ ప్రతినిధి డాక్టర్ భద్ర



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ప్రపంచ పర్యావరణ సంస్థ అరుణోదయ సాంస్కృతిక సమైక్య పీడీఎస్ విజ్ఞానభ సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని హైదర్ గూడ లో ఎన్ఎస్ఎస్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు ప్రముఖ ప్రజా గాయని పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యవర్గ సభ్యురాలు విమలక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద జరిపిన ధమనకాండను ప్రతి ఒక్కరు ఖండించాలి ముఖ్యంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే పున సమీక్షించుకొని అనేక రకాల జీవవైవిద్యాలకు జీవులకు ఆవాసంగా ఉన్న 400 ఎకరాల భూమిని వారసత్వ సంపదను ప్రభుత్వం కాపాడాలి రాజకీయాలకు పోకుండా పంతాలకు పోకుండా విద్యార్థుల మీద జరిగిన గమన కాండను ప్రభుత్వం వెంటనే ఆలోచించాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ డాక్టర్ భద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ధమనకాండను ప్రతి ఒక్కరు ఖండించాలి ముఖ్యంగా విద్యార్థులపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి ప్రభుత్వం పంతాలకు పోకుండా విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని మానవీయ కోణంలో పర్యావరణ పరిరక్షణ కోణంలో అర్థం చేసుకొని అనేక రకాల జంతువులు అర్థనాదాలతో అర్థరాత్రి రోడ్ల మీదికి వచ్చి ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో జాతీయ పక్షి రాష్ట్ర జంతువు ఎంతో దయనీయమైన స్థితిలో అర్థనాదాలు చేస్తా ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజు ప్రకృతికి పర్యావరణం విశ్వవిద్యాలయంలో సాధారణ పరిస్థితి నెలకొల్పి అరెస్టు చేసిన విద్యార్థుల భేషరత్తుగా విడుదల చేసి విద్యార్థుల మీద పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకొని అఖిలపక్షం మీటింగ్ ఏర్పాటు చేసి యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ నియమించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీదనే ఉన్నదన్నారు. ఈ పోరాటం అంతిమ విజయం సాధించిందాకా అందరం ఉమ్మడి వేదిక మీదకి రావాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లూరు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా హైదరాబాద్ నగరానికి ఆక్సిజన్ అందిస్తున్న అటవీ సంపద జంతు సంపద వారసత్వ సంపద పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉంది కేవలం ప్రభుత్వం ప్రకటనలు మాత్రమే చేస్తూ తప్ప చేతలలో ఎక్కడ కూడా పర్యావరణ కాపాడట్లేదు ఇప్పటికే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఓ యుద్ధ భూమిగా మార్చింది ప్రభుత్వం రాత్రికి రాత్ర జెసిబిలను ఏర్పాటుచేసి విద్యార్థులను లాటి దెబ్బలతో కొట్టి మానవత్వం లేకుండా క్రూరంగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్య అన్నారు ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పర్యావరణ ఉద్యమం అభినందనలు తెలిపారు భవిష్యత్తులో విద్యార్థులు చేస్తున్న అన్ని పోరాటాలకు ప్రతి ఒక్కరం బాసటగా నిలుద్దాం అని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో దయానంద రావు మాట్లాడుతూ ఉన్నది ప్రకృతి సంపదన కాపాడ్డానికి భవిష్యత్తు తరాలకి మన ఇవ్వగలిగిన ఒకే ఒక్క ఆస్తి పర్యావరణ పరిరక్షణ ఇప్పటికే హైదరాబాద్ మహానగరం మొత్తం కాంక్రీట్ జంగిల్ గా మారిపోయింది ఒకప్పుడు హైదరాబాద్ అంటే సరస్సుల నగరం ఉద్యానవనాల నగరంగా పేరు ఉండేది. ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న విద్యార్థుల ఒక పోరాటం కేవలం వాళ్ల స్వార్థం కోసం వాళ్ళ స్వలాభం కోసం కాదు ఆ పోరాటంలో న్యాయం ఉంది ధర్మం ఉంది సత్యం ఉంది భవిష్యత్తు తరాలకి కావలసిన ఆక్సిజన్ కోసం చేస్తున్న ఈ పోరాటాన్ని ప్రతి ఒక్కరు ముందుండి నడిపించాలి ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేనియెడల ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని సందర్భంగా హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విజ్ఞానభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అల్లూరి విజయ్ మాట్లాడుతూ విద్యార్థిలోకం ఏ స్వార్థం లేకుండా చేస్తున్న పోరాటం మీద ప్రభుత్వం అత్యంత దారుణంగా లాఠీలు ఝులిపిస్తూ ఆడపిల్లలను కూడా చూడకుండా మానవత్వాన్ని మరచి పోలీసుల బలగాన్ని ప్రయోగించి అర్ధరాత్రి అని చూడకుండా విశ్వవిద్యాలయాన్ని మారణకాండగా మరిచారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంతాలకు పోకుండా వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా పిలువునిచ్చారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
4 ఏప్రిల్ 2025
8
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


## "28°C" మూవీ ప్రేక్షకుల ఆదరణ పొందుతుంది

తెలుగుతో పాటు తమిళంలో పలు హిట్ మూవీస్, వెబ్ సిరీస్‌లు చేస్తూ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు హీరో నవీన్ చంద్ర. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా "28°C". ఈ చిత్రాన్ని ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో రూపొందించారు "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా.అనిల్‌విశ్వనాథ్. "28°C" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యంగ్ ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హీరో నవీన్ చంద్ర ఇంటర్వ్యూలో "28°C" మూవీలో నటించిన ఎక్సిపీరియన్స్ తెలిపారు. ఆరేళ్ల కిందట ఈ మూవీ జర్నీ బిగిన్ అయ్యింది. ఒకరోజు రెస్టారెంట్‌లో ఉండగా డా.అనిల్‌విశ్వనాథ్ కలిసి తన దగ్గర స్టోరీ ఉందని చెప్పారు. రెండ్రోజుల తర్వాత కథ విన్నాను. చాలా యూనిక్‌గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్‌లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆసక్తికరంగా సాగుతుంది. వినగానే ఈ కథ కొత్తగా ఉందని అనిపించింది. అప్పటికి నాపై అందాల రాక్షసి మూవీ ఎఫెక్ట్ చాలా ఉండేది. ఆ మూవీ తర్వాత కొన్ని వేరే జానర్ మూవీస్ చేసినా లవ్‌స్టోరీ మూవీస్‌లో ఎక్కువ ఆఫర్స్ వచ్చేవి. "28లీ%జ%" సినిమాను బిగిన్ చేశాం. ఆ మూవీలో నేను తప్ప మిగతా అంతా కొత్త వాళ్లే. ఫస్ట్ డే షూటింగ్ తర్వాత డైరెక్టర్ అనిల్ మూవీని బాగా తెరకెక్కించగలడనే నమ్మకం ఏర్పడింది. "28°C" సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. ఫస్ట్ అమెరికా అనుకున్నాం కానీ ఆ టైమ్ లో విదేశీ ఆర్టిస్టులకు ఎంట్రీ కష్టంగా ఉండేది. జార్జియా వెళ్లినప్పుడు కూడా రెండుసార్లు రిజెక్ట్ అయి వెనక్కి వచ్చాం. ఆ తర్వాత లోకల్ గా ఈ వార్త బాగా ప్రచారం కావడంతో మళ్లీ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అయిన కార్తీక్, అంజలి ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు. వాళ్లిద్దరు డాక్టర్స్‌గా సెటిల్ అవుతారు. అయితే అంజలికి అనారోగ్య సమస్య వల్ల ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్‌లోనే చూసుకోవాలి. ఇలా నిజంగా ఎవరికీ జరగదు. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్‌గా మలిచారు మా డైరక్టర్. డాక్టర్ కాబట్టి అనిల్ విశ్వనాథ్ సినిమాలో మెడికల్ టర్మ్స్ చాలా డీటెయిల్డ్‌గా రాశారు.



## 'ఓ భామ అయ్యో రామ' టైటిల్ సాంగ్ లిరికల్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్‌చేయనున్న ఈ చిత్రం టీజర్‌ను ఇటీవల విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్‌కు అనూహ్య స్పందన వస్తుంది. కాగా ఎలాగుండే వాడ్నే ఎలాగా అయిపోయానే... అంటూ సాగే ఈ చిత్రం టైటిల్ సాంగ్ లిరికల్ వీడియోను గురువారం విడుదల చేసింది చిత్రబృందం. ఈటైటిల్ సాంగ్‌కు శ్రీహర్ష ఈమని సాహిత్యం అందించగా, శరత్ సంతోష్ ఆలపించారు. రథన్ స్వరాలు అందించిన ఈ పాటకు మెయిన్ మాస్టర్ కొరియోగ్రఫీని అందించారు. ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ '' ఎంతో యూత్‌ఫుల్‌గా కొనసాగే పాట ఇది. ఈ పాటలో హీరో, హీరోయిన్ ఎనర్జీ ఎంతో ప్లస్ అయ్యే విధంగా ఉంటుంది. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు.



## 'హోం టౌన్' వెబ్ సిరీస్ చూస్తే మీ సొంతూరు గుర్తుకువస్తుంది -నటుడు రాజీవ్ కనకాల



ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ నెల 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు మీడియా మిత్రులకు 'హోం టౌన్' వెబ్ సిరీస్ స్పెషల్ ప్రివ్యూ ప్రదర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ - 'హోం టౌన్' వెబ్ సిరీస్ లో నటించే అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నా. ఈ సిరీస్ ను బిగ్ స్క్రీన్ మీద మీతో పాటే నేనూ చూస్తున్నా. మిగతా ఎపిసోడ్స్ మరింత ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. ఈ ప్రివ్యూ చూసిన వారిలో కొందరికి తమ సొంత ఊరు, మరికొందరికి తమ గత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఉంటాయి. ఈ సిరీస్ లో పిల్లల అల్లరి చూస్తుంటే 35 ఏళు వెనక్కి వెళ్లిన ఫీలింగ్ కలిగింది. నవీన్ మేడారం గారు 'హోం టౌన్' వెబ్ సిరీస్ కు బ్యాక్ బోన్ గా ఉండి నడిపించారు. అలాగే మా డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లె అందరికీ కనెక్ట్ అయ్యేలా సిరీస్ రూపొందించారు. టెక్నికల్ సైడ్ మంచి క్వాలిటీతో ఈ సిరీస్ తెరకెక్కింది. నాతో పాటు కలిసి నటించిన ఝాన్సీ గారికి ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నిర్మాత నవీన్ మేడారం మాట్లాడుతూ- 90'%o% ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత మా సంస్థలో చేసిన వెబ్ సిరీస్ 'హోం టౌన్'. 90'%o% ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ లో ఆ ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్ స్టార్స్ ఎలా అయ్యారో 'హోం టౌన్' సిరీస్ రిలీజ్ తర్వాత కూడా ఇక్కడున్న ఈ ముగ్గురు పిల్లలకు కూడా అలాంటి గుర్తింపు వస్తుంది. ఈ సిరీస్ ను చేసే అవకాశం ఇచ్చిన ఆహా ఓటీటీకి థ్యాంక్స్. 'హోం టౌన్' ప్రొడ్యూస్ చేయడంలో దేవ్ దీప్ గాంధీ కుండు సినిమాటోగ్రాఫీ, సురేష్ బొబ్బిలి మ్యూజిక్..ఇలా నా టెక్నికల్ టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. 'హోం టౌన్' మా ఎంఎన్ ఓపీ బ్యానర్ కు మంచి పేరు తీసుకొస్తుందని ఆశిస్తున్నా అన్నారు.

## ఏప్రిల్ 18న 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O వైజ యంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా టీజర్‌కు ఇప్పటికే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'నాయల్ది' చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మూవీ టీం దూకుడుగా ప్రమోషన్లు చేస్తోంది. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని ప్రకటించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాకి రాబోయే వేసవి సెలవుల అడ్వాం టేజ్ కానున్నాయి. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో కళ్యాణ్ రామ్ ను ఇంతకు ముందెన్నడూ చూడని మాస్, యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నారు. తన ఇంటెన్స్ ప్రజెన్స్ సినిమాలోని క్యారెక్టర్ పవర్ ఫుల్ వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది, కళ్యాణ్‌రామ్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారు. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యాని మల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## 'జాక్' చాలా రేసీగా ట్విస్టులతో ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్ - కొంచెం క్రాక్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాలో సిద్దు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇక ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను విడుదల చేసిన అనంతరం



ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ .. 'బొమ్మరిల్లు జాక్ కథను చెప్పినప్పుడే చాలా ఎగ్జైట్ అయ్యాను. ఇది చాలా పెద్ద కథ. పైకి కనిపించేది కాదు.. లోపల చాలా ఉంటుంది. భాస్కర్ జానర్ మార్చడం వల్ల జాక్ చాలా కొత్తగా అనిపిస్తుంది. టిల్లు, టిల్లు స్క్వేర్ కారెక్టరైజేషన్ ఏ మీటర్‌లో ఉంటుందో.. జాక్ అంతకు మించి ఉంటుంది. టిల్లు అనేది కారెక్టరే బేస్డ్ సినిమా అయితే.. జాక్‌లో కారెక్టర్‌తో పాటు అదిరిపోయే కథ కూడా ఉంటుంది. ఇంటర్వెల్‌లో వచ్చే ఛార్మినార్ ఎపిసోడ్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఉంటుంది. జాక్ ఐడియానే అద్భుతంగా ఉంటుంది. ఆ ఐడియా నుంచి వచ్చిన సీక్వెన్స్ ఇంకా బాగుంటాయి. భాస్కర్ ఈ సినిమా కోసం దగ్గరదగ్గరగా రెండేళ్లు పని చేశారు. రొటీన్ యాక్షన్ సినిమాలా ఉండదు. చాలా రేసీగా ఉంటుంది. జాక్ అనేది నిజంగానే క్రాక్ లాంటి పాత్ర. చాలా ట్విస్టులు ఉంటాయి. స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉంటుంది. ఈ చిత్రం ఏప్రిల్ 10న రాబోతోంది. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది' అని అన్నారు. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ .. 'బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో పని చేసే అవకాశం రావడం నా అదృష్టం. చిన్నప్పుడు ఆయన పాటలకు వైబ్ అవుతుండేదాన్ని. అలాంటి స్థాయి నుంచి ఈ రోజు ఆయన సినిమాలో నటించడం, ఆయన పాటల్లో కనిపించడమే నా సక్సెస్. సిద్దు గారు సెట్స్‌లో ఎంతో సపోర్ట్ చేసేవారు. ఆయన సినిమా పట్ల ఎంతో డెడికేటెడ్‌గా, ప్యాషనేట్‌తో ఉంటారు. సెట్స్‌లో ఆయన సీన్లను ఇంప్రోవైజ్ చేసే తీరు చూసి నేను భయపడేదాన్ని. సిద్దు లాంటి గొప్ప యాక్టర్‌తో నటించడం ఆనందంగా ఉంది. ఆయన్నుంచి నేను చాలా నేర్చుకున్నాను. ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. జాక్ సినిమా ఏప్రిల్ 10న రాబోతోంది. ఈ మూవీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.

## 'త్రిబాణధారి బార్బరిక్' నుంచి ఫీల్ గుడ్ సాంగ్

సత్య రాజ్ ప్రధాన పాత్రలో స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న భారీ చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి దర్శకుడు మోహన్ శ్రీవత్స. వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పాటలు, గ్లింప్స్, టీజర్‌లు అంచనాల్ని పెంచేశాయి. ఇక తాజాగా మరో ఫీల్ గుడ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. అనగా అనగా కథలా అంటూ సాగే ఈ పాటను టీకేఆర్ కాలేజ్‌లో విద్యార్థుల సమక్షంలో బుధవారం నాడు కాలేజ్ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి రిలీజ్ చేశారు.



ఈ పాటను కార్తిక్ ఆలపించారు. ఇంఫ్యూజన్ బ్యాండ్ అందించిన హృద్యమైన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. ఇక సనరే రాసిన సాహిత్యంతో తాతయ్య అనే ఎమోషన్, మనవరాలితో తాతయ్యకు ఉండే అనుబంధాన్ని చక్కగా వివరించారు. ఇక పాటను రిలీజ్ చేసిన అనంతరం సత్య రాజ్ మాట్లాడుతూలి .. 'టీకేఆర్ కాలేజ్‌లోని విద్యార్థుల ఉత్సాహం, ఎనర్జీ చూస్తుంటే ఆనందంగా ఉంది. ఇలా పద్నాలుగు వేల మంది విద్యార్థుల సమక్షంలో పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మా పాటను విడుదల చేసిన తీగల కృష్ణారెడ్డి గారికి.. ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన హరనాథ్ రెడ్డి గారికి, అమర్ నాథ్ రెడ్డికి థాంక్స్. త్రిబాణధారి బార్బరిక్ చిత్రంలోని 'అనగా అనగా కథలా' పాటను రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఈ చిత్రం త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత విజయ్‌పాల్ రెడ్డి అడిదాల మాట్లాడుతూ...' టీకేఆర్ కాలేజ్‌లో మా పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి మాకు సహకరించిన టీకేఆర్ కాలేజ్ చైర్మన్ తీగల కృష్ణారెడ్డికి థాంక్స్' అని అన్నారు.

## నా క్యారెక్టర్ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ హెబ్బా పటేల్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఓదెల రైల్వే స్టేషన్ సినిమా చేసినప్పుడు దీనికి సీక్వెల్ ఉంటుందని అనుకున్నారా?**

ఓదెల రైల్వే స్టేషన్ లాక్ డౌన్ టైం లో చేసిన సినిమా. కరోనా కారణంగా షూటింగులన్నీ ఆగిపోయాయి. మళ్లీ ఎప్పుడు మొదలవుతాయో కూడా



తెలియని సమయంలో సంపత్ నంది అండ్ టీం ధైర్యంగా ముందుకు వచ్చి ఓదెల చేయడం జరిగింది. నిజానికి ఆ సమయంలో దీనికి సీక్వెల్ అవుతుందని నేను అనుకోలేదు. సినిమా చాలా మంచి విజయాన్ని అందుకుంది. మేము ఊహించిన దాని కంటే గొప్ప విజయం దక్కింది. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా బావుందని మెచ్చుకున్నారు. అయితే అప్పుడు కూడా ఈ సినిమాకి సీక్వెల్ ఈ స్థాయిలో ఉంటుందని, ఇంత గ్రాండ్ స్కేల్లో సీక్వెల్ వస్తుందని నేను ఊహించలేదు. కరోనా సమయంలో ఒక చిన్న ప్రయత్నంగా మొదలుపెట్టిన ఓదెల ఘనవిజయాన్ని అందుకొని, ఇప్పుడు ఇంత గ్రాండ్ స్కేల్లో సీక్వెల్ ఓదెల 2ని ప్రేక్షకులకు ముందు తీసుకురావడం చాలా ఆనందంగా ఉంది.

**ఓదెల 1 కి ఓదెల 2కి డిఫరెన్స్ ఏంటి?**

ఓదెల1 అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఓదెల 2 సూపర్ నేచురల్ థ్రిల్లర్. ఓదెల కంటే ఓదెల2 మచ్ బిగ్గర్. చాలా అద్భుతమైనటువంటి ఎలిమెంట్స్ ఉంటాయి. ఆడియన్స్ కి గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది.

**తమన్నాతో మీ కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి?**

ఇందులో తమన్నాతో నాకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. తను నా సిస్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. అయితే సినిమాలో ఎక్కువ శాతం నేను జైల్ ఎపిసోడ్స్‌లో కనిపిస్తాను. ఫస్ట్ పార్ట్‌లో నా క్యారెక్టర్ ఎంత ఇంపాక్ట్ చూపించిందో ఈ సెకండ్ పార్ట్ లో కూడా అంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. కుమారి 21ఎఫ్ సినిమా నాకు ఒక ఫేమ్ తీసుకొచ్చింది. ఓదెల సినిమా యాక్టర్ గా నాకు ఒక క్రెడిబిలిటీ ఇచ్చింది. నేను అన్ని రకాల పాత్రలు చేయగలనని నమ్మకాన్ని కల్పించింది. ఒక నటిగా ఓదెల నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

## పూనమ్ కౌర్ 'శక్తి ఔర్ సంస్కృతి'

పలు సినిమాలలో నటించి తెలుగు ప్రేక్షకులకు చేరువైన ప్రముఖ నటి పూనమ్ కౌర్, డిజిటల్ వేదికగానూ ఓ వినూత్న కార్యక్రమంతో అలరించానికి సిద్ధమవుతున్నారు. 'శక్తి ఔర్ సంస్కృతి' పేరుతో ప్రసారం కానున్న కార్యక్రమానికి పూనమ్ కౌర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. స్త్రీ శక్తిని, భారతదేశ సంస్కృతిని గౌరవిస్తూ.. ఈ తరంలో స్ఫూర్తి నింపేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం విశేషం. 'శక్తి ఔర్ సంస్కృతి' లాంటి గొప్ప కార్యక్రమానికి పూనమ్ కౌర్ శ్రీకారం చుట్టడం పట్ల తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభినందనలు తెలిపారు. బుధవారం జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా 'శక్తి ఔర్ సంస్కృతి' యొక్క లోగో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు సాధికారత కల్పించడం, సంస్కృతిని కాపాడుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. 'శక్తి ఔర్ సంస్కృతి' లాంటి కార్యక్రమాలు అందుకు దోహదపడతాయని జిష్ణుదేవ్ వర్మ అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044